నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

సంపుటి : 12 | సంచిక : 317 | రంగారెడ్డి | ఎడిటర్ : ఏలె. పురుషోత్తం | 4 మంగళవారం,ఫిబ్రవరి,2025 | పేజీలు : 4+ | ₹ 3

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## లక్ష డప్పులు వెయ్యి గొంతులకతో సీఎం కుర్తీ షేక్ కావాలి

## గంధం లక్ష్మయ్య ఎమ్మార్పీఎస్ ఎం.ఎస్.పి



కొల్లాపూర్ ,ఫిబ్రవరి ,3 (నగర నిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) : పాన్ గల్ మండల కేంద్రంలో ఈనెల 7 న చేపట్టబోయే లక్ష డప్పులు కార్యక్రమానికి మద్దతుగా మండల కేంద్రంలో అంబెడ్కర్ విగ్రహం దగ్గర నుంచి 100 డప్పులతో ఎంఎస్పి జిల్లా అధ్యకషులు ఎమ్మార్పీఎస్ కార్యనిర్వహక అధ్యక్షులు గంధంలక్ష్మయ్య మాదిగ ఆద్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగాగంధం లక్ష్మయ్య మాట్లాడుతూ మాదిగల లక్ష డప్పుల మోత, వెయ్యి గొంతుకలు శబ్దానికి ప్రభుత్వం ఎస్సి వర్గీకరణ చెస్తాడా లేక పదవి దిగిపోతాడా, అని మాదిగల డప్పుల శబ్దం, వెయ్యి గొంతుకల శబ్దం ఢిల్లీకి వినపడి ఢిల్లీ షేక్ కావాలని , ప్రతి మాదిగ బిడ్డ కదలివచ్చి హైద్రాబాద్ ను పిబ్రవరి 7న హైదరాబాద్ కు తరలిరావాలని తెలిపారు. ఈ ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రామకృష్ణ మాదిగ, సీనియర్ నాయకులు చిక్కపల్లి నరసింహ మాదిగ, ఎర్రం చంద్రయ్య మాదిగ, ఎర్రం సిద్దయ్య మాదిగ, ఎర్రం ఈ రాములు మాదిగ, , సీనియర్ నాయకులు ఆది స్వామి మాదిగ, ఆదిస్వామి, తిరుమల, రామకృష్ణ ,సాయి, పీ కుమార్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## కస్తూరిబా గురుకుల పాఠశాల ఆకస్మిక తనిఖీ





- **మరికల్ మండల ఎంపీఓ పావని**

నారాయణపేట, ఫిబ్రవరి 3, (నగరనిజం): నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని పసుపుల గ్రామంలో ప్రభుత్వ కస్తూరిబా గురుకుల పాఠశాలను సోమవారం మరికల్ మండల ఎం పి ఓ పావని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఆమె పరిశీలించారు. అదేవిధంగా గురుకుల పాఠశాలలో పలు వసతుల్లో సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీఓ పావని మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఆమె అధికారులను ఆదేశించారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె హెచ్చరించారు. ఈ తనిఖీలో కస్తూరిబా పాఠశాల ప్రిన్సిపాల్ చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎంపీడీవో కార్యాలయంలో అఖిలపక్ష పార్టీల సమావేశం



- **మరికల్ మండల ఎంపీడీవో కొండన్న**

నారాయణపేట,ఫిబ్రవరి 3,(నగరనిజం): ఓటర్ల జాబితాల అభ్యంతరలపై అఖిలపక్ష పార్టీల అధ్యక్షుల సమావేశాన్ని మరికల్ ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు మరికల్ మండల ఎంపీడీవో కొండన్న ఒక ప్రకటనలో తెలిపారు. పొలంలోని అన్ని గ్రామాలలో గల గ్రామపంచాయతీలో గల ఓటర్ల అభ్యంతరలపై మంగళవారం మధ్యాహ్నం రెండు గంటలకు సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశానికి అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు తప్పనిసరిగా హాజరు కావాలని ఆయన కోరారు.

## ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

- **నారాయణ పేట జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్**



నారాయణపేట,ఫిబ్రవరి 3, (నగర నిజం): ప్రజావాణి కార్యక్రమంలో బాగంగా వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ బాధితుల నుండి 05 ఫిర్యాదులను స్వీకరించి వాటిని చట్టప్రకారం పరిశీలించవలసిందిగా సీఐ ఎస్ఐ లకు సూచించారు. 02 ఫిర్యాదులు ఫ్యామిలీ గొడవలకు సంబంధించినవి కాగా, 03 భూ-తగాదాలకు సంబంధించిన ఫిర్యాదులు రావడం జరిగింది. భూ తగాదాలకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలని లేదా సామరస్యంగా మాట్లాడుకొని సమస్యలు పరిష్కరించుకోవాలని, ఏలాంటి ఆవేశాలకు లోనుకారదు అని ఫిర్యాదుదారులకు ఎస్పీ గారు సూచించారు. బాధితులు తీసుకొవచ్చే ఎలాంటి ఫిర్యాదులు పెండింగ్లో ఉంచరాదని వాటిని వెంటనే చట్ట ప్రకారం పరిష్కరించాలని ఫోన్లో మాట్లాడి సంబంధిత అధికారులకు సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ నిరంతరం పని చేస్తుందని, పోలీసులు ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించి వారికి సరైన న్యాయం అందించి భరోసా, భద్రత కల్పించాలని సూచించారు. ప్రస్తుతం అధునాతన టెక్నాలజీ పెరుగుతున్నందున సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయి కావున ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అత్యవసర సమయంలో డయల్ 100 లేదా 1930 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని ఎస్పీ కోరారు.

## శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ శిఖరాన్నికి విరాళం



నారాయణపేట, ఫిబ్రవరి, 3,(నగరనిజం): నారాయణపేట జిల్లాలోని ధన్వాడ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ శిఖర నిర్మాణమునకు లక్ష ఒక్క వెయ్యి ఒక వంద పదహార్లు విరాళం ప్రకటించిన శ్రీ చిట్టెం మాధవ రెడ్డి గారు, ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకులువీరితోపాటు చిట్టెం రాఘవేందర్ రెడ్డి 51000, చీరాల సుధాకర్ రెడ్డి 51,000 విరాళంగా ఇవ్వడం జరిగింది. ఈ నగదును ఆలయ కమిటీ సభ్యులు,శిఖర నిర్మాణ బాధ్యులు జుట్ల సత్యనారాయణ గౌడ్, బోయ బాలకిష్టయ్య టీచర్ ,పూజారి నర్సిములు కి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.విరాళం ప్రకటించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపిన ఆలయ కమిటీ సభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## జవహర్‌నగర్‌లో నివసించే ప్రతి ఇంటికి వెంటనే ఇంటి పన్ను తీసుకోవాలి రంగుల శంకర్‌నేత



నగరనిజం న్యూస్ ఫిబ్రవరి 03 రాష్ట్ర ఓబిసి మోర్చా బిజెపి పార్టీ ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలోని ప్రజాదర్బార్ లో గౌరవ అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి ని కలిసి జవహర్ నగర్ లో గ్రామకంఠంలో నివసించే వారికి మరియు ఇల్లు కట్టుకున్న అర్హులైన వారికి వెంటనే హౌస్ టాక్స్ తీసుకోవాలి. అది కూడా సరైన డాక్యుమెంట్ చెక్ చేసి వారి పేరు ఆన్లైన్లో వచ్చే విధంగా చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది 2018, 2019 ‘ 2020 వరకు. కట్టిన టాక్సుమాన్యువల్గా ఇచ్చిన టాక్స్ రిసిప్స్ ఆన్లైన్లో చేర్చకపోవడం వల్ల కూడా holder of the property అని హౌస్ టాక్స్ ఇస్తున్నారు.కనీసం గ్రామ కంఠంలో నివసించే ప్రజలకు మాన్యువల్.గా కట్టిన టాక్స్ లో ఆన్లైన్లో రాకపోతే వాటిని వారి పేరుపై ఆన్లైన్లో టాక్సు చేయాలి. అన్ని ఇస్తే రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి ఎలా సాధ్యపడుతుంది.హౌస్ టాక్స్ లేకపోవడం వల్ల నీటి కనెక్షన్ కూడా ఇవ్వడం లేదు. కావున ఇక్కడ నివసించే వారికి తప్పకుండా హౌస్ టాక్స్ తీసుకోవాలి.హౌస్ టాక్స్ కట్టడం లేట్ అయినచో ప్రతినెల 2% లాగా ఇంట్రెస్ట్ వేయడం దారుణం.మేము డంపింగ్ యార్డ్ బాధితులము మాకు ఇక్కడ టాక్స్ తక్కువగా ఉండాలి.ఉచితంగా నల్ల కలెక్షన్లు ఇచ్చి నీటి సరఫరా చేయాలని కూడా కోరుకుంటున్నాము.కావున జవహర్ నగర్ లో నివసించే వారికి ప్రతి ఒక్కరికి ఇంటి టాక్స్ తీసుకోవాలని కోరుకుంటున్నాం,ఈ విషయంలో అధికార ప్రభుత్వం బాధ్యత వహించి తక్షణమే స్పందించి సమగ్రమైన విచారణ చేపట్టాలి.లేని ఎడల రాష్ట్ర బిజెపి ఓబీసీ ఆధ్వర్యంలో ప్రజల పక్షాన తీవ్ర స్థాయిలో ఉద్యమిస్తామని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది.ఈకార్యక్రమంలో ముత్యం సుజాత రాష్ట్ర ఎస్సీ మోర్చా సెక్రటరీ,మహేష్ గౌడ్ సెక్రటరీ, కోస్గి శివ కేశవ్ బిజెపి మాజీ వైస్ ప్రెసిడెంట్, శ్రీనివాస్ గౌడ్, రాహుల్ సింగ్ బీజేవైఎం వైస్ ప్రెసిడెంట్, మెలై కుమార్, నోముల సాయినాథ్, విగ్నేష్, భాను ప్రకాష్ బీజేవైఎం వైస్ ప్రెసిడెంట్ తదితరులు పాల్గొన్నారు.

## నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దగ్ధం

- **పేటలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీగా నిరసన,ధర్నా**







నారాయణపేట,ఫిబ్రవరి 3, (నగర నిజం):గౌరవనీయులైన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ.ఎనుముల రేవంత్ రెడ్డి మరియు తెలంగాణ పీసీసీ అధ్యక్షులైన మహేష్ కుమార్ గౌడ్ గార్ల ఆదేశాల మేరకు సోమవారం ఉదయం 10:00 గంటల సమయం నందు నారాయణపేట జిల్లా డిసిసి అధ్యక్షులైన కె.ప్రశాంత్ కుమార్ రెడ్డిగారి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై కేంద్ర బడ్జెట్ సమావేశంలో వివక్ష చూపి మరియు నిధుల కేటాయింపులో అన్యాయం చేసినందుకు నిరసనగా ఈరోజు నారాయణపేట జిల్లా కేంద్రంలో నర్సిరెడ్డి గారి చౌరస్తాలో భారీ నిరసన ధర్నా కార్యక్రమం చేపట్టి కేంద్ర ఫైనాన్స్ మినిస్టర్ నిర్మల సీతారామన్ మరియు కేంద్ర ప్రైమ్ మినిస్టర్ మోదీల దిష్టిబొమ్మలను దహనంకిషన్ రెడ్డి, బండి సంజయ్ ఇప్పుడు ఎక్కడ ఉన్నారు? వారికి ఆత్మగౌరవం ఉంటే తమ మంత్రి పదవులకు రాజీనామా చేయనివ్వండి...గౌరవనీయులైన సీఎం రేవంత్ రెడ్డి గారు తెలంగాణ కోసం యోధుడిలా పోరాడుతుంటే తెలంగాణకు చెందిన బీజేపీ కేంద్ర మంత్రులు ఢిల్లీ ముందు తల వంచి మన ప్రజలకు ద్రోహం చేస్తున్నారు...ముఖ్యంగా నారాయణపేట జిల్లా డిసిసి అధ్యక్షులు కె.ప్రశాంత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ..,కేంద్ర బడ్జెట్ సమావేశంలో మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికిచాలా అన్యాయం జరిగింది.. ఎందుకంటే..? కేటాయింపులన్నీ ఎన్నికలు జరగబోయే రాష్ట్రాలకు మరియు ఎన్డీఏ భాగ సౌమ్య రాష్ట్రాలకు దక్కాయి..అలాగే కేంద్ర జి డిపి లో రాష్ట్రం వాటా 5 శాతంగా ఉన్నా కానీ నిధులు విదల్చలేదు..రాష్ట్రం నుంచి పన్నుల రూపంలో రూ. 26 వేల కోట్లు కేంద్రానికి వెళ్లాయి..గతంలో కంటే 12 శాతం పెరిగిన రాష్ట్రం పై చిన్నచూపు చూడ్డానికి రాజకీయ కారణాలు కారణం..బిజెపికి ఎనిమిది మంది ఎంపీలను ఇచ్చినా కూడా తెలంగాణ ప్రజలకు మోడీ ప్రభుత్వం ద్రోహంచేస్తుంది.బీహార్, ఢిల్లీ, ఏపీ, గుజరాత్ లకు మాత్రమే ప్రాధాన్యతనివ్వడం కక్ష సాధింపు కాదా! గౌరవనీయులైన సిఎం రేవంత్ రెడ్డి గారు, డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క గారు పలుసార్లు ప్రధానితో సహా కేంద్ర మంత్రులను కలిసి రూ.1.63 వేల కోట్ల సహాయం కోసం అర్థించారు. అలాగే హైదరాబాద్ మెట్రో-2 ప్రాజెక్టు 76.4 కిలోమీటర్ల విస్తరణకు కేంద్రం వాటాగా రూ.17.212 కోట్లు కేటాయించాలని కోరగా రూపాయి కూడా ఇవ్వలేదు. ముఖ్యంగా ప్రపంచస్థాయి నగరంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్, శివారు మున్సిపాలిటీలకు సివిస్ ఎంపీ కింద భూగర్భ డ్రైనేజీకి నిధులు కేటాయించాలని విన్నవించుకున్నా అన్యాయం చేసారు.కాలుష్యం నివారణ కొరకై మూసీ నది హైదరాబాద్ లో 55కి మీ ప్రవహిస్తోంది. మురుగు కూపంగా మారిన మూసీ నది పునరుజ్జీవం కోసం రూ.4 వేల కోట్లు అడిగితే కేంద్రం నిరాశ పర్చింది.తెలంగాణ రాష్ట్రానికి లిఐఐటీ, ఐఐఎం, ఐఐఐటీ, సైనిక్ స్కూల్స్ ను కేటాయించాలని కోరినా పట్టించు కోలేదని చాలా అంశాలపై కె.ప్రశాంత్ రెడ్డి మాట్లాడడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిలుగా నారాయణపేట జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ విజయ్ కుమార్,నారాయణపేట మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివారెడ్డి, నారాయణపేటజిల్లా మహిళా అధ్యక్షురాలు ప్రసన్నా రెడ్డిగారు, ప్రజాప్రతినిధులు,అనుబంధ సంఘాల నాయకులు, నారాయణపేట జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్షులు, టౌన్ అధ్యక్షులు,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు,ఎస్సీ సెల్ అధ్యక్షులు,బీసీ సెల్మైనార్టీ సెల్ అధ్యక్షులు,సీనియర్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్‌మీట్‌లో పతకాలు సాధించిన జిల్లా పోలీస్‌లు

- **పథకాలు సాధించిన పోలీస్ అధికారులను సన్మానించిన జిల్లా ఎస్పీ**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి, 3, నగరనిజం :జనవరి 28 నుండి ఫిబ్రవరి 01 వరకు కరీంనగర్ లో జరిగిన 3వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ గేమ్స్ మీట్ లో జిల్లా పోలీస్ అధికారులు 7 పతకాలు సాధించడం జరిగింది. ఈ అధికారులను జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి సోమవారం నాడు జిల్లా పోలీస్ కార్యలయంలో అభినంధించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... రాష్ట్ర స్థాయి పోటీలలో జిల్లా నుండి 7 పతకాలు సాధించడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. ముందు ముందు వచ్చే పోటీలలో వికారాబాద్ జిల్లా పోలీస్ డిపార్ట్మెంట్ తరుపున మరిన్ని పతకాలు సాధించాలనే లక్ష్యంగా పెట్టుకోవాలని, విధి నిర్వహణలో ఎన్ని ఒత్తిళ్ళు వునన్నా ఖచ్చితంగా ప్రతి ఒక్కరూ గేమ్స్ స్పోర్ట్స్ లలో నిత్యం పాల్గొనేటట్లు అలవాటు చేసుకోవాలని సూచించారు. గేమ్స్ స్పోర్ట్స్ వలన పోలీసులకు మోటివేషన్ తో పాటు, నైపుణ్యాలను ప్రోత్సహించేందుకు ఉపయోగపడుతుంది అని తెలిపారు. క్రీడల్లో గెలుపు ఓటములు ముఖ్యం కాదని, క్రీడల్లో ఎంత ప్రతిభ కనబరిచారో ముఖ్యమని అన్నారు. కాగా, అబ్దుల్ మన్సూర్ కనోయింగ్ లో వెండి పతకం, కె.స్వాతి హైజంప్ లో వెండి పతకం, టి.ప్రకాష్ బాక్సింగ్ లో కాంస్య పతకం, ఏ.శివ దర్శన్ హైజంప్ లో కాంస్య పతకం, ఎన్.శ్రీను, జి.శ్రీనివాస్ లు టైక్యండో లో కాంస్య పతకం, రవీందర్ స్విమ్మింగ్ లో కాంస్య పతకం సాధించడం జరిగింది. జిల్లా అధికారులు 2 వెండి, 5 కాంస్య పతకాలతో మొత్తం 7 పతకాలు సాధించారు.ఈ కార్యక్రమంలో వికారాబాద్ ఏఆర్ డిఎస్పి వీరేశ్, ఆర్ఐ లు అంజాత్ పాషా, డేవిడ్, ఎస్ఐ లు, ఆర్ఎస్ఐ లు, పతకాలు సాధించిన పోలీస్ అధికారులు ఏ.శివ దర్శన్, అబ్దుల్ మన్సూర్, స్వాతి, ప్రకాష్, ఎన్.శ్రీను, రవీందర్, జి.శ్రీనివాస్ లు తదితరులు పాల్గొన్నారు.

# సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ఆకస్మిక తనిఖీ

• మరికల్ మండల తాసిల్దార్ అనిల్ కుమార్



నారాయణపేట,ఫిబ్రవరి 3, (నగరనిజం): నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను మరికల్ మండల తాసిల్దార్ అనిల్ కుమార్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గురుకుల పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనం మెనూ పట్టికను ఆయన పరిశీలించారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో నాణ్యమైన భోజనాన్ని అందించాలని అధికారులకు ఆయన ఆదేశించారు . మధ్యాహ్న భోజన పథకంలో విద్యార్థులకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. గురుకుల పాఠశాలలో పలు వసతులను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మరికల్ మండల ఆర్ ఐ శ్రీనివాస్ రెడ్డి, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ తదితరులు పాల్గొన్నారు.

# జగద్గిరిగుట్టలో లక్ష్మీ వెంకటేశ్వర స్వామి మహోత్సవం వేడుకలు



కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 3,(నగరనిజం): శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి మహోత్సవం జాతర సందర్భంగా ఐ ఎన్ టి సి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుడ ఐలయ్య గౌడ్ మాజీ కౌన్సిలర్ గూడ వర్మ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయ భూమిని కొంతమంది రాజకీయ నాయకులు గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో విచ్చలవిడిగా కబ్జాయినదని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ నాయకత్వంలో దేవాలయ భూమిని సర్వే చేపించి దేవాలయ అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి ద్వారా మంత్రి కొండ సురేఖ నిధులు తీసుకొచ్చి దేవాలయాన్ని అభివృద్ధి చేస్తామని హైడ్రా కమిషనర్ ద్వారా దేవాలయ భూమిని సర్వే జరిపి హద్దులు నిర్ణయించడానికి ప్రయత్నిస్తామని అన్నారు దేవాలయ నూతన కమిటీ శ్రీనివాస రవీందర్ వేణు మహేష్ కాంగ్రెస్ నాయకులు సాయి ప్రవీణ్ గౌడ్ మహిళా నాయకులు మంగ రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులు చెల్లించాలి



• 5 న సిఎం క్యాంప్ కార్యాలయం ను ముట్టడిని విజయవంతం చేయండి

నారాయణపేట,ఫిబ్రవరి 3(నగరనిజం) : గ్రామాల్లో అభివృద్ధి పనులు చేసిన నేటికీ బిల్లులు రాకపోవడంతో ఆ యొక్క బిల్లులు వెంటనే విడుదల చేయాలని పెండింగ్ బిల్లుల బాధితుడు అంజయ్య డిమాండ్ చేశారు. పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని తెలంగాణ సర్పంచ్‌ల సంఘం జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు యాదయ్య పిలుపు మేరకు పెండింగ్ లో ఉన్న మాజీ సర్పంచ్ లు అందరు సిఎం కార్యాలయం ముట్టడికి తరలిరావాలని అంజయ్య కోరారుబిల్లులు చెల్లించాలని మాజీ సర్పంచ్ లు డిమాండ్ చేస్తున్న పట్టించుకోవడం లేదన్నారుబిల్లులు రావలసిన మాజీ సర్పంచులుతరలి రావాలని అంజయ్య కోరారు.

# ఎస్సీ వర్గీకరణ అమలుకై లక్ష డప్పుల వెయ్యి గొంతుల పోస్టర్ విడుదల



నారాయణపేట,ఫిబ్రవరి 3,( నగర నిజం): నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల కేంద్రంలో సోమవారం నాడు ఎస్సీ కమ్యూనిటీ హాల్ దగ్గర ఎస్సీ వర్గీకరణ అమలుకై లక్ష డప్పుల వెయ్యి గొంతుల పోస్టర్ ను ఎమ్మార్పీటీ నాయకులు విడుదల చేశారు. 7న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. పోస్టర్ విడుదల కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు. టాకీ రాజన్న, గౌరవ అధ్యక్షులు చింతన పువ్వు నరసింహులు, శంకర్, ఎంఆర్పి టి టి నాయకులు ఊసు తిమ్మయ్య, జి. బసంత్, ఎం భరత్ ఆటో నాగరాజు బొక్కి తిరుమలేష్ దయ్యాల కురుమయ్య రిక్షా కాశమయ్య జట్రం రవి అక్కెముల కడపయ్య జె గోపాల్ చిన్న గుడ్డి వెంకటేష్ బోకి వెంకటేష్. సిద్దు ఆటో తదితరులు పాల్గొనడం జరిగింది.

# యాదాద్రి భువనగిరిజిల్లా స్థాయి క్విజ్ పోటీలు

• తేదీ 25 ఫిబ్రవరి 2025 వరకు వాట్సాప్ ద్వారా పేర్లు నమోదు చేసుకోవాలి




యాదాద్రి భువనగిరి ఫిబ్రవరి 3 (నగరనిజంన్యూస్) : శ్రీ పాలకూర శివయ్య గౌడ్ స్మారక ఫౌండేషన్ చౌటుప్పలమరియుశ్రీ బడుగు రామస్వామి కమలమ్మ ఫౌండేషన్ చౌటుప్పల సంయుక్త ఆద్వర్యం లో యాదాద్రి భువనగిరి జిల్లాస్థాయి క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు నేదోక ప్రకటనలో తెలిపారు.ఎనిమిదవ తరగతి, 9వ తరగతి మరియు పదవ తరగతి విద్యార్థులకు యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయి కాంపిటీషన్స్ నిర్వహించి నగదు పారితోషికముతో పాటు జ్ఞాపికలు అందజేయడం జరుగుతుందనిఊ పేర్కొన్నారు.లిప్రతి పాఠశాల నుంచి రెండు టీములు మాత్రమే పాల్గొనాలి. ప్రతి టీం లో ముగ్గురు విద్యార్థులు ఉండాలిలినాలుగవ తరగతి నుండి పదవ తరగతి వరకు గల పాఠ్యాంశముల నుండి మరియు జనరల్ నాలెడ్జ్ ప్రశ్నలు క్విజ్ కాంపిటీషన్లో అడగబడును.మొదటి బహుమతి 21000 మరియు షీల్డ్ ,రెండవ బహుమతి 15000మరియు షీల్డ్ ,మూడవ బహుమతి 12000 మరియు షీల్డ్,పాల్గొన్న ప్రతి టీంకు కన్సోలేషన్ బహుమతులు మరియు వ్యక్తిత్వ వికాస గ్రంథాలు అందజేయబడునని తెలిపారు.తేదీ 25 ఫిబ్రవరి 2025 వరకు వాట్సాప్ ద్వారా పేర్లు నమోదు చేసుకోవలసి ఉంటుంది.లిక్విజ్ కాంపిటీషన్ నిర్వహణ తేదీనిఐదు రోజుల ముందుగా ప్రకటించబడుతుంది.లినిర్వహణ స్థలం చౌటుప్పల జిల్లా యాదాద్రి భువనగిరివివరాలకు చరవాణి నెంబర్ 98487 11424 మరియు 984817 55 03 సంప్రదించాలని కోరారు.

# నేను 'బీసీ'ని.. కుల గణనలో రాలేదు!

• తెలంగాణ ఉద్యమ జర్నలిస్టుల వేదిక కన్వీనర్ భారత సుదర్శన్



హైదరాబాద్ , ఫిబ్రవరి ,3,(నగరనిజంన్యూస్) 20 ఏండ్లుగా ఒక నిబద్ధత గల జర్నలిస్టుగా, బీసీ నాయకుడిగా ఉన్న నా వివరాలు గానీ, మా కుటుంబ వివరాలు గానీ సేకరించలేదని 'తెలంగాణ ఉద్యమ జర్నలిస్టుల వేదిక రాష్ట్ర కన్వీనర్ భారత సుదర్శన్ ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో జరిగిన బీసీల కుల గణన తూతూ మంత్రంగా జరిగిందని, స్వతంత్ర భారత దేశంలో బీసీలపై అతిపెద్ద కుట్రలు జరుగుతున్నాయని సుదర్శన్ తెలిపారు.తెలంగాణలో కుల గణన సరిగ్గా జరగలేదని అన్ని వర్గాలూ ముక్తకంఠంతో నొక్కి చెబుతున్నాయన్నారు కాస్త ఆలస్యమైనా సరే, కుల గణనను సవ్యంగా చేసి తెలంగాణను ఆదర్శంగా చేయకపోగా నవ్వులపాలయ్యే విధంగా చేయడం భావ్యం కాదన్నారు. బీసీల జనాభాను తక్కువ చేసి చూపడమంటే బీసిలను అవమానుంచడమేనని 'తెలంగాణ ఉద్యమ జర్నలిస్టుల వేదిక' అభిప్రాయ పడుతున్నదన్నారు. ఇలాంటి ఘటన తెలంగాణ చరిత్రలోనే కాదు భారత దేశ చరిత్రలో కూడా లేదని సుదర్శన్ అన్నారు.20 ఏండ్లుగా బీసీ ఉద్యమాలతో పాటుగా అనేక ఉద్యమాల్లో ప్రత్యక్షంగా పాల్గొన్నానని భారత సుదర్శన్ తెలిపారు. ఆర్.కృష్ణయ్య, విజిఆర్ నారగోని, బిఎస్ఎ స్వామి గారల నుండి ఇప్పటి బీసీ ఉద్యమకారుల వరకూ.. ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ గారి నుంచి నేటి రాజకీయ ఉద్యమ నేతల వరకూ.. ప్రతి బీసీ ఉద్యమ సంఘం, ఉద్యమకారులతో మమేకమై ప్రత్యక్షంగా, పరోక్షంగా చిత్తశుద్ధితో పనిచేసినానని సుదర్శన్ అన్నారు. అలాంటిది నా కుటుంబ వివరాలతో పాటుగా రాష్ట్రంలో వేలాది కుటుంబ వివరాలను సేకరించలేదని, ఆ బాధితుల నుంచి అనేక పిర్యాదులు వస్తున్నాయన్నారు. ఎవరినో తప్పు పట్టేందుకు కాదని, జరిగిందంతా ఒక ప్రహసనంలా.. ఒక తంతులా జరిగిందనేదే ముఖ్యమన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఒక్క బీసీలు మాత్రమే 56% పైగా ఉంటారని, కుల గణన సరిగ్గా జరిపితే నిజాలు నిగ్గు తేలుతాయన్నారు. ఈ నివేదిక తప్పుల తడక పట్ల ప్రతి బీసీ నిరసన తెలుపాలెనని 'తెలంగాణ ఉద్యమ జర్నలిస్టుల వేదిక' కోరుతున్నది. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి ప్రజా ప్రతినిధికి తమ నిరసన తెలియజేయాలని వేదిక మనవి చేస్తున్నది. బీసీ జనగణననే సరిగ్గా జరగనప్పుడు సామాజిక న్యాయం జరుగుతుందనేది నూటికి నూరు శాతం అబద్ధమని 'తెలంగాణ ఉద్యమ జర్నలిస్టుల వేదిక' రాష్ట్ర కన్వీనర్ భారత సుదర్శన్ స్పష్టం చేశారు. జనాభాలో సగం శాతం పైగా ఉన్న బీసీల కుల గణన సవ్యంగా జరిగితేనే రాష్ట్రం, దేశం త్వరితగతిన అభివృద్ధి చెందుతుందన్నారు.

# శంషాబాద్ ఆర్జీఐ ఎస్సై రామచంద్రయ్యకు సీపీ అవినాష్ మహంతి ప్రశంస

• ఎస్సైగా పదవీ విరమణ చేసిన రామచంద్రయ్యను ఘనంగా సన్మానించిన సీపీ అవినాష్ మహంతి

• హారతి పట్టి... తిలకం దిద్ది ఘనంగా ఇంట్లోకి ఆహ్వానం పలికిన భార్యా పిల్లలు

• కేక్ కట్ చేయించి పదవీ విరమణ సంబురం నిర్వహించిన రామచంద్రయ్య కుటుంబ సభ్యులు





రాజేంద్రనగర్, ఫిబ్రవరి, 3(నగరనిజం ప్రతినిధి) : కానిస్టేబుల్ గా పోలీసు ఉద్యోగం లో చేరి ఎస్సై రిటైర్మెంట్ అయిన శంషాబాద్ ఆర్.జి.ఐ.ఏ సబ్ ఇన్స్పెక్టర్ రామచంద్రయ్య సేవలను ఎంతగానో ప్రశంసించారు సైబరాబాద్ కమీషనర్ అవినాష్ మహంతి. ఎలాంటి మచ్చ లేకుండా 40 ఏళ్లపాటు పోలీసు శాఖలో సేవలందించిన రామచంద్రయ్య అందరికీ ఆదర్శప్రాయుడని కమిషనర్ అవినాష్ మహంతి కొనియాడారు. రామచంద్రయ్య కానిస్టేబుల్ గా, హెడ్ కానిస్టేబుల్ గా, ఏఎస్ఐ గానే కాకుండా ఎస్సైగా రాష్ట్రవ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్ల లో పదవీ బాధ్యతలు నిర్వహించి ప్రజల చేత మన్ననలు అందుకున్నారని ఆయన ప్రశంసించారు. శంషాబాద్ ఆర్.జి.ఐ.ఏ ఎస్సైగా పదవీ బాధ్యతలు నిర్వర్తించి ఆదివారం నాడు పదవీ విరమణ చేసిన రామచంద్రయ్య కు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కమీషనర్ అవినాష్ మహంతి... ఎస్సై రామచంద్రయ్యను ఇటు పోలీసు సిబ్బంది అటు ఆయన కుటుంబ సభ్యుల సమక్షంలో శాలువా కప్పి పూలమాలవేసి ఘనంగా సన్మానించారు. 40 ఏళ్ల సుదీర్ఘ ప్రయాణంలో ఎలాంటి మచ్చ లేకుండా ప్రజలకు సేవలు అందించిన రామచంద్రయ్య ను పోలీసు సిబ్బంది ఆదర్శంగా తీసుకోవాలని అవినాష్ మహంతి సూచించారు.

**• కానిస్టేబుల్ గా ప్రయాణం.... ఎస్సైగా తిరుగు ముఖం**

ఎస్సైగా పదవీ విరమణ చేసిన రామచంద్రయ్య 1984 లో కానిస్టేబుల్ గా పోలీసు శాఖలో చేరారు. ఈ మేరకు మొదట రామచంద్రపురం పీఎస్ లో ఆయన కానిస్టేబుల్ గా జీవితాన్ని ప్రారంభించిన ఆయన 1987 వరకు అక్కడే విధులు నిర్వర్తించారు. ఆ తర్వాత 1987 లో మల్కాజ్ గిరి పోలీస్ స్టేషన్ కు బదిలీ అయిన రామచంద్రయ్య...1990 వరకు మూడేళ్ల పాటు అక్కడే పని చేశారు. అనంతరం 1990 లో ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ కు బదిలీ అయిన రామచంద్రయ్య 1996 వరకు కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తించి సీసీఎస్ బాలనగర్ కు బదిలీ అయ్యారు. మూడేళ్ల అనంతరం 1999 లో హయత్ నగర్ పోలీస్ స్టేషన్ కు బదిలీ అయిన రామచంద్రయ్య.... ఏడాదిన్నర అనంతరం పేట్ బషీరాబాద్ పీఎస్ కు బదిలీ అయ్యారు. ఈ మేరకు 2006 వరకు అక్కడే పదవీ బాధ్యతలు నిర్వర్తించిన ఆయన ఆ తర్వాత సనత్ నగర్ పీఎస్ కు బదిలీ అయ్యారు. ఆ తర్వాత హెడ్ కానిస్టేబుల్ గా శిక్షణ పొందాక 2006 లో దుండిగల్ పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొందారు. ఐదేళ్ల పాటు హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తించిన రామచంద్రయ్య 2011 లో ఏఎస్ఐ గా పదోన్నతి పొందారు. ఈ మేరకు 2014 వరకు దుండిగల్ లోనే ఏఎస్ఐగా కొనసాగారు. ఈ మేరకు 2014 లో చందానగర్ పోలీస్ స్టేషన్ కు బదిలీ అయిన రామచంద్రయ్య ఏడాది పాటు అక్కడ విధులు నిర్వర్తించారు. ఆ తర్వాత ఏడాది పాటు అక్కడ విధులు నిర్వర్తించి తిరిగి బాలానగర్ కు బదిలీ అయ్యారు.

**• ఎస్సైగా జీడిమెట్ల పీఎస్ లో బాధ్యతలు**

ఆ తర్వాత 2017 లో కరీంనగర్ ఎస్సై పోస్టింగ్ శిక్షణ పొంది జీడిమెట్ల పీఎస్ లో పోస్టింగ్ తీసుకున్నారు. ఈ మేరకు ఏడాదిన్నర పాటు జీడిమెట్లలో పనిచేసిన ఆయనను అధికారులు ఎన్నికల కోడ్ నేపథ్యంలో కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ కు బదిలీ చేశారు. అక్కడ మూడున్నర సంవత్సరాలు ఎస్సైగా బాధ్యతలు నిర్వర్తించి శంషాబాద్ ఆర్జీఐఏ పీఎస్ కు బదిలీ అయ్యారు. ఈ నేపథ్యంలో శంషాబాద్ ఆర్జీఐఏ పోలీస్ స్టేషన్ లో ఎస్సైగా పదవీ బాధ్యతలు నిర్వర్తిస్తూ ఆదివారం నాడు పదవీ విరమణ చేశారు రామచంద్రయ్య.







**• హారతి పట్టి.... తిలకం దిద్ది ఘనంగా స్వాగతం పలికిన కుటుంబ సభ్యులు**

సైబరాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సిపి అవిలాష్ మహంతి సమక్షంలో పదవీ విరమణ చేసి ఇంటికి తిరిగి వచ్చిన రామచంద్రయ్యకు ఆయన సతీమణి మంగళ హారతి పట్టి తిలకం దిద్ది ఇంట్లోకి గ్రాండ్ వెల్కమ్ చెప్పారు. అనంతరం కుటుంబ సభ్యుల సమక్షంలో ఆయన చేత కుటుంబ సభ్యులు కేక్ కట్ చేయించి వేడుక జరిపారు.



# కార్యకర్త కుటుంబానికి అండగా కాంగ్రెస్ పార్టీ

**మరణించిన కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే జిఎంఆర్ సతీమణి కవిత**



ఫిబ్రవరి 03,(నగరనిజం ప్రతినిధి) : మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలం బస్వాయిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సాకలి రవి అకాల మరణం చెందారు.ఈ సందర్భంగా దేవరకద్ర ఎమ్మెల్యే జీ.మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు వారి సతీమణి కవిత సోమవారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి,మనోధైర్యాన్ని కల్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సతీమణి కవిత మాట్లాడుతూ... పార్టీ కోసం పని చేసిన కార్యకర్తలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందన్నారు.అదేవిధంగా ప్రభుత్వ పరంగా మృతుని కుటుంబాన్ని ఆదుకుంటామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో దేవరకద్ర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంజల్ రెడ్డి,మార్కెట్ వైస్ చైర్మన్ హన్మంత్ రెడ్డి మరియు బస్వాయపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# ఖమ్మంలో వాహ్ అర్చిత నారాయణం

- అర్చిత నారాయణం డిజైనర్ స్టూడియో తొలి ఔట్ లెట్ ను ప్రారంభించిన మంత్రి తనయుడుతుమ్మల యుగంధర్, ప్రముఖ సినీ గాయని గీతామాధురి
- సినీ ఇండస్ట్రీలో హీరో హీరోయిన్లకు డ్రెస్సింగ్ డిజైనింగ్ లో పేరుగాంచిన అర్చిత నారాయణం, ఇపుడు ఖమ్మంకు అందుబాటులోకి వెంకటేశ్వర్లు, మధవిల ద్వారా ఫ్రాంచైజీ సేవలు..
- ఏ శుభకార్యమైన నచ్చినదుస్తులకు కేరాఫ్ అర్చిత నారాయణం.





ఖమ్మం ఫిబ్రవరి 03.(నగరనిజం బ్యూరో ):వినూత్న డిజైన్లకు యువతులు మహిళలు యువకులు నచ్చే విధంగా మెచ్చే విధంగా స్టిచ్చింగ్ తో వివిధ డిజైన్లతో తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ తర్వాత ఖమ్మంకు, ఈ ఔట్ లెట్ ను పరిచయం చేయడం ఖమ్మంలోని వెంకటేశ్వర్లు, మాధవిలు ఫ్రాంచైజీ తీసుకురావడం అభినందనీయమని, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు డాక్టర్ తుమ్మల యుగంధర్, ప్రముఖ సినీ నేపథ్య గాయని గీతా మాధురి అన్నారు. సోమవారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని పింక్స్ అండ్ బ్లూస్, దమ్ రో, ' ఫర్నిచర్స్, 'స్లామ్' లైఫ్ స్టైల్ ఫిట్నెస్ స్టూడియో భవన సముదాయంలో, నూతన 'అర్చిత నారాయణం' డిజైనింగ్ స్టూడియో ఔట్ లెట్ ను వారు ప్రారంభించి మాట్లాడారు..గతంలో మనకు నచ్చిన రెడీమెడ్ దుస్తులను కొనుగోలు చేసుకుని, దర్జీ వద్దకు వెళ్లి, తమకు నచ్చిన మోడల్స్ లలో కుట్టించుకొని, ఆయా వేడుకలకు వెళ్లే వారిని చూసేవారమని, అదేవిధంగా రెడీమేడ్ షాపులలో రెడీమేడ్ డ్రెస్ లను ఆయా షోరూంలో నేరుగా కొనుగోలు చేసుకుని వివిధ వేడుకలలో వెళ్లే వారిని కూడా చూసేవారమని ఇప్పుడు ట్రెండ్ మారిందని, పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ కంప్యూటర్ యుగంలో టెక్నాలజీకే రంగులు అద్దినట్లుగా వివిధ డిజైనింగ్ లు, అదే విధంగా బొటిక్ తరహాలో నూతన ఒరవడికి అర్చిత నారాయణం శ్రీకారం చుట్టిందని వారు అన్నారు. బ్రాండెడ్, తేలికైన దుస్తులకు వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా వినూత్న డిజైన్లతో వివాహ శుభకార్య వేడుకలలో... ఔరా అనిపించే విధంగా.. అర్చిత నారాయణ డిజైనింగ్ స్టూడియో తన ముద్రను వేసుకుందని వారు అన్నారు.

- **హైదరాబాద్ తర్వాత ఇది ఫస్ట్ ఔట్ లెట్ బ్రాంచ్ అని మనకు కావలసిన డిజైన్లను స్టిచింగ్ చేసి ఇవ్వడం**

అర్చిత నారాయణం డిజైనింగ్ స్టూడియో ను అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయం అని వారన్నారు.. నాణ్యతకు, స్పెషాలిటీకి పెట్టింది పేరు అర్చిత నారాయణం అని వారన్నారు. వినియోగదారులకు కావలసిన ఫ్యాబ్రిక్ ని తమ ఫోన్లో వారికి నచ్చిన డిజైన్ ను చూపుతూ, ఇక్కడ దుస్తులు కొనుగోలు చేసిన వారికి ఈ ఔట్ లెట్ సేవలు అందిస్తుందని చెప్పారు. డ్రెస్సెస్, సారీస్, వోణీలు, లెహంగాస్, మెన్స్ వేర్, కోట్స్, బ్లేజర్స్, కిడ్స్ వేర్ వివిధ డిజన్లతో ఈ ఆర్చిత డిజైన్స్ స్టూడియో ఇపుడు ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలతో పాటు సమీప జిల్లాలు సూర్యాపేట, వరంగల్, మహబూబాబాద్, నల్లగొండ,జిల్లాల వాసులు ఈ అర్చిత నారాయణం డిజైనింగ్ స్టూడియో... వెంకటేశ్వర్లు, మాధవిలకు ఈ ఔట్ లెట్ ద్వారా మరో వస్త్ర వ్యాపార రంగంలోకి అడుగు పెట్టే సేవలు అందించడం శుభసూచకమని వారన్నారు. తొలుత పూజా కార్యక్రమాలతో ప్రారంభించి, జ్యోతి ప్రజ్వలన అనంతరం వివిధ సేల్స్ స్టాల్స్ ను వారు ప్రారంభించారు. అనంతరం సినీ నేపథ్య గాయని గీతా మాధురి 'లైఫ్' స్టైల్ ఫిట్నెస్ స్టూడియో జిమ్ ను సందర్శించి సందడి చేశారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ 21వ డివిజన్ కార్పొరేటర్ ఆళ్ళ అంజిరెడ్డి, సీనియర్ నాయకులు మమతర్షిప్ మహమ్మద్ ఆశ్రీఫ్, సలీం, డాక్టర్ కరీం తదితరులు పాల్గొన్నారు.

# పంచ సూత్రాలతో ప్రజల్లోకి ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ

- ఐపిసి మహిళా విభాగం జాతీయ అధికార ప్రతినిధి భావన



హైదరాబాద్ ఫిబ్రవరి 3 ( నగరనిజం) : ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ పంచ సూత్రాలకు ఆకర్షితురాల నై ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీలో చేరానని పంచ సూత్రాలతో ప్రజల్లోకి వెళ్లి ప్రజల్లో చైతన్యం తీసుకునే వచ్చే విధంగా కృషి చేయనున్నట్లు మహిళా విభాగం జాతీయ అధికార ప్రతినిధి శ్రీమతి భావన తెలిపారు సో ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు కేబీ శ్రీధర్ పొలిటికల్ జస్టిస్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షుడు నారగోని చేతులు మీదుగా నియామక ఉత్తర్వులను స్వీకరించిన సందర్భంగా భావన మాట్లాడుతూ ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ పంచ సూత్రాలైన 1.మాతృ ప్రేమతో పరిపాలన, 2.ప్రజలందరికీ విద్యా వైద్యం ఉచితం,3. మతసామరస్యాన్ని పాటిస్తూ గోవును జాతీయ ప్రాణియా ప్రకటించడం,4. భారతదేశ మొత్తం సంపూర్ణ మద్య పాన నిషేధం,5. మానవసేవే మాధవసేవ లకు ఆకర్షించి ఐపీసీ పార్టీ లో చేరినట్లు తెలిపారు త్వరలోనే సోషల్ మీడియా ద్వారా ఐపిసి పంచ సూత్రాలను మరింతగా ప్రచారం చేసి ప్రజల్లో చైతన్యం తీసుకుని వచ్చే విధంగా కృషి చేస్తానని తెలిపారు కార్యక్రమంలో ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ జాతీయ కార్యదర్శి నాదెండ్ల సుధాకర్ ఫౌండర్ మెంబర్ ఫైనాన్స్ రాజు అడ్వైజర్ చిత్ర మహిళా విభాగం అధ్యక్షురాలు నాదెండ్ల పద్మిని సేవాదళ్ విభాగం అధ్యక్షురాలు శ్రీమతి పుష్పాంజలి ఐపీసీ క్యాంప్ ఆఫీస్ ఇంచార్జ్ నందికొండలరావు మరియు పొలిటికల్ జస్టిస్ ఫ్రంట్ నాయకులు ఐపీసీ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా జయ విలాసిని డెవలపర్స్ వారి క్యాలెండర్, వెంచర్ బ్రోచర్ ఆవిష్కరణ

- -బ్రోచర్, క్యాలెండర్ ఆవిష్కరించిన తంబూరి దయాకర్ రెడ్డి, బాలసాని




ఖమ్మం ,ఫిబ్రవరి3,(నగరనిజంబ్యూరో):ఖమ్మం ఆర్ఆర్ ఆర్ ఫంక్షన్ హాల్ లో శ్రీ జయ విలాసిని డెవలపర్స్ అండ్ కన్స్ట్రక్షన్స్ అధినేత కుంచపు రాంబాబు మరియు డైరెక్టర్ల ఆధ్వర్యంలో జరిగిన క్యాలెండర్ మరియు నూతన వెంచర్ బ్రోచర్ ను ముఖ్యఅతిథిగా పాల్గొని ఆవిష్కరించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయం ఇంచార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డి మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ బాలసాని మరియు దయాకర్ రెడ్డి ని ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జాబిలి హెూమ్స్ పార్ట్నర్ సైదులు సీనియర్ డైరెక్టర్ కొండయ్య అనంతరాములు విజయేందర్ సునీల్ కుమార్ అంబాల వెంకటేశ్వర్లు రామారావు రెడ్డి రవి సురేందర్ రాజు కాజా శ్రీకాంత్ ఉమా శంకర్ కిట్టు జిల్లా కాంగ్రెస్ నాయకులు వాలబోయిన వెంకటేశ్వర్లు ఊడుగు రమేష్ గౌడ్ పాల్గొన్నారు.




# కార్యకర్త కుటుంబానికి అండగా కాంగ్రెస్ పార్టీ

- మరణించిన కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే జిఎంఆర్ సతీమణి కవిత



ఫిబ్రవరి 03,(నగరనిజం ప్రతినిధి)మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలం బస్వాయిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సాకలి రవి అకాల మరణం చెందారు. ఈ సందర్భంగా దేవరకద్ర ఎమ్మెల్యే జీ.మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు వారి సతీమణి కవిత సోమవారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి,మనోధైర్యాన్ని కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సతీమణి కవిత మాట్లాడుతూ పార్టీ కోసం పని చేసిన కార్యకర్తలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందన్నారు. అదేవిధంగా ప్రభుత్వ పరంగా మృతుని కుటుంబాన్ని ఆదుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంజల్ రెడ్డి,మార్కెట్ వైస్ చైర్మన్ హన్మంత్ రెడ్డి మరియు బస్వాయపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# శాఖల వారీగా ఖాళీగా ఉన్న పోస్టుల వివరాలు తెలియజేయాలి

- ప్రజావాణికి 106 దరఖాస్తులు
- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్





వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 3 నగర నిజం: వికారాబాద్ జిల్లా శాఖల వారీగా ఖాళీగా ఉన్న పోస్టుల వివరాలను సమర్పించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణిలో భాగంగా జిల్లా అధికారులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ కారుణ్య నియామకాల్లో భాగంగా ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న టైపిస్టు, జూనియర్ అసిస్టెంట్, ఆఫీస్ సబార్డినేట్ పోస్టుల భర్తీకి సంబందించి వివరాలను రోస్టర్ పాయింట్ వారీగా ఖాళీల వివరాలను వెంటనే సమర్పించాలని కలెక్టర్ తెలిపారు.ప్రజావాణిలో 106 దరఖాస్తులు వచ్చాయి. ప్రజావాణిలో కారుణ్య నియామకాలు, ఆపద్బంధువు, ఇందిరమ్మ ఇళ్లు, పెన్షన్, రైతు భరోసా, రుణ మాఫీ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డు, వ్యవసాయ , పశు సంవర్ధక శాఖ లకు సంబంధించిన దరఖాస్తులు వచ్చాయి. దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి సమస్యల పరిష్కార దిశగా కృషి చేయాలని కలెక్టర్ అధికారుల సూచించారు. ప్రజావాణిలో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ , అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, ఆర్డిఓ వాసు చంద్ర లు ప్రజల నుండి విజ్ఞప్తులను స్వీకరించారు.



# రామచంద్రయ్య దంపతులను ఘనంగా సన్మానించిన కాంగ్రెస్ నేత గుంటి ప్రవీణ్

- ఎస్సైగా పదవీ విరమణ చేసిన రామచంద్రయ్య దంపతులకు కొత్త దుస్తులు పెట్టి ఘనంగా సన్మానం





రాజేంద్రనగర్, ఫిబ్రవరి 3(నగరనిజం ప్రతినిధి): రంగారెడ్డి జిల్లా శంషాబాద్ ఆర్జీఐఏ పోలీస్ స్టేషన్ లో ఎస్సైగా పదవీ బాధ్యతలు నిర్వర్తించి పదవి విరమణ చేసిన రామచంద్రయ్య ను శంషాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ సీనియర్ నేత గుంటి ప్రవీణ్ అలియాస్ మిట్టు ఘనంగా సన్మానించారు. ఈ మేరకు సోమవారం నాడు ఆయన నివాసానికి వెళ్లిన కాంగ్రెస్ నేతలు గుంటి ప్రవీణ్, సుబోధ్ తదితర నేతలు ఎస్సైగా పదవీ విరమణ చేసిన రామచంద్రయ్య తోపాటు ఆయన సతీమణిని శాలువా కప్పి పూలమాలను వేసి ఘనంగా సన్మానించారు. అంతేకాకుండా రామచంద్రయ్య దంపతులకు గుంటి నవీన్ కొత్త దుస్తులు పెట్టి తమ అభిమానాన్ని చాటుకున్నారు. శంషాబాద్ ఎయిర్పోర్ట్ పోలీస్ స్టేషన్ లో ఎస్సైగా పదవీ విరమణ చేసిన రామచంద్రయ్య గడిచిన 40 ఏళ్ల పాటు పోలీసు శాఖలో వివిధ హెూదాల్లో పనిచేస్తూ ప్రజలకు సేవ చేశారని కాంగ్రెస్ సీనియర్ నేత గుంటి ప్రవీణ్ అలియాస్ మిట్టు ప్రశంసించారు. పదవి విరమణ చేసిన రామచంద్రయ్యకు దేవుడు ఆయు రారోగ్యాలు ప్రసాదించాలని ఆయన ఆకాంక్షించారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# పారిశ్రామిక పార్కుకు భూములు ఇచ్చేందుకు రైతుల సమ్మతి

- 218 మంది రైతులు భూములు ఇవ్వడానికి సమ్మతి
- సమ్మతి అవార్డు పొందిన రైతులకు ఒకే దాఫాలో నష్టపరిహారం
- రైతులు ఎలాంటి అపోహలకు తావివ్వద్దు
- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 3 నగర నిజం : వికారాబాద్ జిల్లాలో పారిశ్రామిక పార్క్ కు భూములను ఇచ్చేందుకు సమ్మతి ఇచ్చిన రైతులకు నష్ట పరిహారం తో పాటు అప్రూవ్ లేఅవుట్ ప్రకారం ఇంటి స్థలాలను ఇవ్వడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు.సోమవారం కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో పారిశ్రామిక పార్క్ కోసం అసైన్డ్ భూములకు సంబంధించి దుద్యాల్ మండలం హకీమ్ పేట్ గ్రామ రైతులతో కలెక్టర్ ప్రతీక్ జైన్ చర్చలు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ...ఫారమ్-సి నోటిఫికేషన్ జారీచేసిన 60 రోజలకు సమ్మతి అవార్డు కోసం జారీ చేయబడిందన్నారు. పేర్కొన్న వ్యవధిలో భూసేకరణలో ఏవైనా అభ్యంతరాలు తదితర అంశాలపై జిల్లా స్థాయి సంప్రదింపుల కమిటీ సమావేశంలో కూలంకుశంగా చర్చించడం జరిగిందని, 218 మంది రైతులకు సంబంధించి హకీం పేట గ్రామంలో మొత్తం 351 ఎకరాల భూమి ఉందని దీనిపై రైతులతో చర్చ నిర్వహించి రైతుల సమ్మతాన్ని పొందినట్లు కలెక్టర్ తెలిపారు. సమ్మతి అవార్డు పొందిన రైతులకు ఒకే దఫాలో చెక్కుల ద్వారా నష్ట పరిహారాన్ని చెల్లించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. రైతులు ఎలాంటి అపోహలకు తావునివ్వకూడదని ఆయన అన్నారు.ఎకరానికి 20 లక్షలు, 150 గజాల ఇంటి స్థలములో ఇందిరమ్మ ఇల్లు, అర్హతల మేరకు ఇంటికి ఒక ఉద్యోగం కల్పించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ లింగ్యా నాయక్ , తాండూరు సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అసిస్టెంట్ కలెక్టర్ ట్రైనీ ఉమా హారతి , టిజిఐఐసి జోనల్ మేనేజర్ ఓ.వి.టీ. శారద, అసిస్టెంట్ జోనల్ మేనేజర్ అజీమ సుల్తానా, దుద్యాల తహసిల్దార్ కిషన్, హకీంపేట రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# నులిపురుగుల నివారణ మాత్రలు పకడ్బందీగా పంపిణీ చేయాలి

- రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి
- 10 సంవత్సరాలలోపు పిల్లలందరికీ మాత్రలు తప్పనిసరి
- నులిపురుగుల కరపత్రాలు, గోడప్రతులు ఆవిష్కరణ





ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 3 ( నగరనిజం ) :ఒకటి నుండి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరికి ఈ నెల 10న తప్పనిసరిగా నులి పురుగుల నివారణ మాత్రలు వేయించాలని కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సూచించారు. ఈ మేరకు జిల్లా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో అల్బెన్ డజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని విస్తృత స్థాయిలో చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో కరపత్రాలు, గోడప్రతులను కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... నులి పురుగుల వల్ల పిల్లలలో ఎదుగుదల లోపించడం, మందబుద్ధి, రక్తహీనత, చదువుపై ఏకాగ్రత కోల్పోవడం వంటి రుగ్మతలకు వారు లోనవుతారని అన్నారు. దీనిని నివారించేందుకు ప్రభుత్వం ప్రతియేటా రెండు పర్యాయాలు నులి పురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేయిస్తోందని తెలిపారు. ఇందులో భాగంగా ఫిబ్రవరి 10వ తేదీన జిల్లా వ్యాప్తంగా అన్ని వసతి గృహాలు, విద్యా సంస్థలు, అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలు, కిశోర బాలబాలికల సంఖ్యకు అనుగుణంగా ప్రతి ఒక్కరికి అల్బెన్ డజోల్ మాత్రలు పంపిణీ జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని సూచించారు. జిల్లాలో ఒకటి నుండి 19 సంవత్సరాల వయస్సు కలిగిన 8 లక్షల 60 వేల 696 మంది పిల్లలకు ఆల్బెండజోల్ టాబ్లెట్స్ వేయడానికి అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు ఆల్బెండజోల్ టాబ్లెట్స్ వేయించేలా అవగాహన కలిగించాలని, గ్రామాలలో టామ్ టామ్ ద్వారా తెలియ చెప్పాలని, ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని అన్నారు. అన్ని పాఠశాలలు, జూనియర్ కాలేజీలు, అంగన్వాడీ కేంద్రాలలో వంద శాతం పిల్లలకు టాబ్లెట్స్ వేసేలా కార్యాచరణ ఉండాలని, ఆరోజు పిల్లలు తప్పనిసరిగా హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నులి పురుగులను నివారించి ఆరోగ్యాన్ని మెరుగుపరచేందుకు ప్రతి సంవత్సరం రెండు విడతలుగా ఫిబ్రవరి, ఆగష్టు మాసాలలో నివారణ దినోత్సవాలను నిర్వహించడం జరుగుతున్నదని, అన్నం తిన్న తరువాత ఒకటి నుండి 2 సంవత్సరాల పిల్లలకు సగం టాబ్లెట్ పొడి చేసి, 2 నుండి 3 సంవత్సరాల పిల్లలకు ఒక టాబ్లెట్ పొడి చేసి 3 సంవత్సరాల నుండి 19 సంవత్సరాల పిల్లలకు ఒక మాత్ర నమిలి మింగే విధంగా వేయాలని సూచించారు. పిల్లలకు మాత్ర వేయగానే తాగేందుకు తగిన త్రాగునీరు అందుబాటులో ఉంచాలని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో అన్ని జాగ్రత్తలు తీసుకొని వంద శాతం ఆల్బండజోల్ మాత్రలు వేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం నూటికి నూరు శాతం విజయవంతమయ్యేలా వైద్య, విద్యాశాఖతోపాటు ఐసీడీఎస్, సంక్షేమ శాఖల అధికారులు అంకితభావంతో కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో డిఆర్ఓ సంగీత, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ వేంకటేశ్వర రావు, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జనతా గారేజ్ ప్రారంభించిన మంత్రి పొంగులేటి



ఖమ్మం:ఫిబ్రవరి 3,(నగర నిజం బ్యూరో ):ఖమ్మం నగరం బల్లేపల్లిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తాళ్లూరి రాము ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన జనతా గారేజ్ కార్ కేర్ ను తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరి రాము- అరుణ మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ మువ్వా విజయ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# అంబిటస్ దిస్కూల్‌లో ఘనంగా వసంత పంచమి వేడుకలు



చౌటుప్పల్ ఫిబ్రవరి 3 (నగర నిజం) : చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం వలిగొండ రోడ్డులోని అంబిటస్ ది స్కూల్ నందు వసంత పంచమి అక్షరాభ్యాసం వేడుకలను అంబిటస్ విద్య సంస్థల చైర్మన్ కుంచారం జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఎంతో ఘనంగా నిర్వహంచినారు. ఈ కార్యక్రమాన్ని అంబిటస్ విద్య సంస్థల చైర్మన్ కుంచారం జైపాల్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించినారు. అనంతరం విగ్నేశ్వర, మహాసరస్వతి హెూమ పూజా కార్యక్రమాలు చైర్మన్ కుంచారం జైపాల్ రెడ్డి, పిసాటి శ్రీకాంత్ రెడ్డి లు ఘనంగా నిర్వహించారు. వేద పండితులు సామూహిక పూజ నిర్వహించి నూతన ప్రవేశం పొందిన చిన్నారులకు అక్షరాభ్యాసం గావించి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా చైర్మన్ జైపాల్ రెడ్డి మాట్లాడుతూ జ్ఞాన సరస్వతి దేవి ఆస్సులతో విద్యార్థులు సంస్కారవంతమైన జ్ఞానాన్ని పెంపోదించుకోవాలని అన్నారు. ఉపాధ్యాయులు కూడా నిత్యం నూతన విషయాలని విద్యార్థులకు అందించి వారిని ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దాలని సూచించారు. ఢమరుకం నుండి వెలువడిన శబ్దాలే సంస్కృత భాష అని, ఈనాటి ప్రపంచం లోని అన్ని భాషలకు సంస్కృతం మొదటిదని అన్నారు. అంబిటస్ ది స్కూల్ లో చదువుతో పాటు, సంస్కారాన్ని అందిస్తూ ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి ఎదిగేటట్టుగా ఏనలేని కృషి చేస్తోందని, భారతీయ కళలకు నిలయమైన ఎన్నో సాంస్కృతిక కార్యక్రమాలను,తమ పాఠశాలలో నిర్వహిస్తున్నామని చైర్మన్ జైపాల్ రెడ్డి తెలిపారు. నర్సరి చిన్నారులు ఎంతో రాగయుక్తంగా సరస్వతి శ్లోక పఠనం చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నారు. అనంతరం పూజా కార్యక్రమానికి విచ్చేసిన విద్యార్థుల తల్లిదండ్రులకు, విద్యార్థులకు ప్రజలకు భోజన సదుపాయాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, పట్టణ ప్రజలు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# తాడూరి శ్రీనివాస్ జన్మదినం సందర్భంగా అన్నదానం



ఖమ్మం :ఫిబ్రవరి 3,(నగర నిజం బ్యూరో):తెలంగాణ ఎంబీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్ జన్మదినం సందర్భంగా ఖమ్మం ప్రభుత్వ హాస్పిటల్ లో కొలిచలం పూర్ణచంద్ర రావు సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.రోగులకు సహాయకుల కు 400 మందికి అన్నదానం చేశారు.పలువురు మాట్లాడుతూ అన్ని దానాలా కంటే అన్న దానం గొప్పదని అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలు గా దరిపల్లి వీరబాబు రిటైర్డ్ ఎస్పీ గుమ్మడిదల సుబ్బారావు దరిపల్లి శ్రీనివాసు పొనుగోటి లక్ష్మణ్ శనగరపు సత్యనారాయణ తిగుళ్ల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


# ప్రధాని మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం




చౌటుప్పల్ ఫిబ్రవరి 3 (నగర నిజం) : కేంద్ర ప్రభుత్వం 2025 - 26 ప్రకటించిన ఆర్థిక బడ్జెట్లో అన్ని రాష్ట్రాలతో పాటు అన్ని వర్గాల ప్రజలకు ముఖ్యంగా పేద మధ్య తరగతి వర్గాలకు ఈ బడ్జెట్లో సముచిత న్యాయం జరిగినది గ్రామీణ పేద ప్రజల,కూలీలు రైతులను,విద్య ఆరోగ్యం ఉపాధి పైన ప్రత్యేక దృష్టి పెట్టిన విధానం ప్రతి ఒక్కరూ స్వాగతిస్తున్నారు.12 లక్షల వార్షిక ఆదాయం తో పాటు ఉద్యోగులకు నిరుద్యోగులకు మంచి బడ్జెట్ గా అభివర్ణిస్తున్నారు.గ్రామీణ ప్రాంతంలోని రోడ్లు మంచినీరు వ్యవసాయంపై పెట్టిన దృష్టి స్వదేశీ వస్తువుల ఉత్పత్తి హర్షించదగ్గది నేషనల్ హైవే రోడ్లు వేగవంతమైన రైళ్లు రైల్వే రోడ్లు రైల్వేస్టేషన్లో ఆధునీకరణ నూతన విమానాశ్రయాల నిర్మాణం,వైద్య కళాశాలలో సీట్ల పెంపు అందరూకొనియాడుతున్నారు.దేశ భద్రత విషయంలో రాజీలేని నిర్ణయాలు ప్రపంచం అర్శిస్తున్నది. 2047 నాటికి ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ కలిగిన దేశంగా దారులు చూపే ఈ బడ్జెట్ ను జీర్ణించుకోలేని కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు వ్యతిరేకించి ధర్నాలు చేయటం సిగ్గుచేటు ఓటర్లను మబ్య పెట్టే పథకాలతో రాష్ట్రాలను దివాళా తీయించే కాంగ్రెస్ నాయకులు బడ్జెట్ ని వ్యతిరేకించటం మానుకొవాలి. లేనిచో ప్రజలకు మీరు దూరమవుతారు.ఇంత చక్కటి బడ్జెట్ ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కు అభినందనలు తెలియజేస్తూప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి చౌటుప్పల్ పట్టణంలో పాలాభిషేకం చేయనైనది. ఈ కార్యక్రమంలో రూరల్ అధ్యక్షులు కైరం కొండ అశోక్, మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన, అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం, ఉపాధ్యక్షులు రమణ గోని శంకర్, పోలోజు శ్రీధర్ బాబు, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, గుజ్జుల సురేందర్ రెడ్డి, కాసుల వెంకటేశం, చినుకుని మల్లేశం, దిండు భాస్కర్, పబ్బు వంశీ, కడారి ఐలయ్య, ఉడుగు యాదయ్య అల్మాస్ పేట గౌతమ్ మిర్యాల రవి,పెదగొని జంగయ్య, ఇస్త్రారి,వెంకటేశం,బడుగు ధనుంజయ,అమృత దశరథ ,దామోదర్ రెడ్డి,గట్టు మొగులయ్య, బుడ్డ సురేష్, తోకల సాయికుమార్, మార్గం స్వామి, నరహరి తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ శ్రేణులు సిద్ధం కావాలి

- మాజీ శాసనసభ్యులు కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి




మహేశ్వరం ఫిబ్రవరి 03 (నగరనిజం) :వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని మాజీ శాసనసభ్యులు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే రెండు వారాల్లో సర్పంచ్ ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉన్నందున ఎన్నికల్లో పోటీ చేసే కాంగ్రెస్ నాయకులు తమ ఏర్పాట్లు చేసుకోవాలని కేఎల్ఆర్ సూచించారు. మున్సిపల్ ఎన్నికలు కొంత ఆలస్యం అయ్యే అవకాశం ఉన్న పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసి అర్హత కలిగిన అభ్యర్థులు కాంగ్రెస్ అమలు చేస్తున్న అభివృద్ధి పథకాలు సంక్షేమాన్ని వివరింగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన తెలిపారు. జనాభాలో సగం భాగం బీసీలు ఉన్నందున వారికి రాజకీయ రిజర్వేషన్ల కోట పెంచేందుకే కులగణన సర్వే చేసినట్లు ఆయన తెలిపారు. జనాభా దామాషా ప్రకారం వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సీట్లు కేటాయిస్తామని ఆయన హామీ ఇచ్చారు. నేడు అసెంబ్లీ ప్రత్యేక సమావేశంలో బీసీ రిజర్వేషన్లపై భూసాని కమిటీ ఇచ్చిన నివేదికపై చర్చ ఉంటుందన్నారు. చట్ట సవరణకు కేంద్ర సహకరిస్తే బీసీలకు పూర్తి న్యాయం చేయొచ్చని కేఎల్ఆర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# శ్లోక ఇంటర్నేషనల్ స్కూల్‌లో వసంత పంచమి వేడుకలు

• హాజరైన మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి





మహేశ్వరం ఫిబ్రవరి 03 (నగరనిజం) :తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలో శ్లోక ఇంటర్నేషనల్ స్కూల్లో నూతనంగా నిర్మిస్తున్న భవనంలో వసంత పంచమి వేడుకలను శ్లోకా స్కూల్ యాజమాన్యం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్ర రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి తుక్కు గూడ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కంటెకర్ మధుమోహన్ తదితరులు హాజరయ్యారు. వారికి స్కూల్ చైర్మన్ బిట్ల శ్రీనివాస్ రెడ్డి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం విద్యార్థులకు అక్షరాభ్యాసం నిర్వహించి వసంత పంచమి వేడుకల సందర్భంగా స్వామివారి తీర్థప్రసాదాలను వారికి అందజేశారు.

# నేడు విద్యుత్ వినియోగదారుల సమావేశం



• కందుకూర్ డివిజన్ ఇంజనీర్ గోపాలకృష్ణ

మహేశ్వరం ఫిబ్రవరి 03 (నగరనిజం) :వేసవిలో విద్యుత్ సమస్యలు లేకుండా ప్రజలకు మెరుగైన విద్యుత్ ను నిరంతరాయంగా సరఫరా చేయడానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు కందుకూరు డివిజన్ కార్యాలయంలో నేడు సాయంత్రం నాలుగు గంటలకు సలహాలు సూచనలు స్వీకరిస్తున్నట్లు కందుకూరు డివిజనల్ ఇంజనీర్ గోపాలకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజేంద్రనగర్ ఎస్ ఈ శ్రీరామ్ మోహన్ అధ్యక్షతన కందుకూర్ డివిజన్ కార్యాలయంలో నేడు సాయంత్రం నాలుగు గంటలకు సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. డివిజన్ పరిధిలోని కందుకూరు మహేశ్వరం పహడి షరీఫ్ బాలాపూర్ ఆమనగల్ కడ్తాల్ తలకొండపల్లి మాడుగుల సంబంధించిన విద్యుత్ వినియోగదారులు నుండి సలహాలు సూచనలు స్వీకరిస్తున్నట్లు ఆయన తెలిపారు.


# తాండూర్ శివం హైస్కూల్‌లో ఘనంగా వసంత పంచమి వేడుకలు





నగరనిజం తాండూర్ ప్రతినిధి ఫిబ్రవరి 3:వికారాబా ద్ జిల్లా తాండూర్ పట్టణంలోని శివం హై స్కూల్ లో వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఆర్యవైశ్య ఇంటర్నేషనల్ ఫెడరేషన్ రొంపల్లి సంతోష్ కుమార్ హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా సోమవారం పాఠశాల ఆవరణలో చిన్నారులతో అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు వసంత పంచమి విశిష్టతను తెలియజేసే ప్రసంగాలు, నృత్యాలు చేశారు. గెలుపొందినవిద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం అధ్యక్షులు గూళి శివకుమార్,సంతోష్ కుమార్ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్య తను వెలికితీసి..సక్రమమైన మార్గంలో తీసుకువెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ గూళి రాణి, విద్యార్థుల తల్లి దండ్రులు, విద్యార్థులు తది తరులు పాల్గొన్నారు.

# ధ్వజస్తంభ ప్రతిష్టాపన జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్



నారాయణపేట ఫిబ్రవరి 3( నగర నిజం ):నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని పెద్ద చింతకుంట గ్రామంలో నియోజకవర్గం కేంద్రం బహర్ పేట లో హనుమాన్ మరియు చౌడేశ్వరి మాత దేవాలయ ప్రాంగణంలో ధ్వజస్తంభ ప్రతిష్టాపన పూజా కార్యక్రమంలో పాల్గొని అనంతరం శ్రీ చౌడేశ్వరి మాత అమ్మవారిని దర్శించిన జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ ఈ సందర్భంగా జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ గారిని శాలువాతో సత్కరించిన ఆలయ అభివృద్ధి కమిటీ మరియు గ్రామ పెద్దలు,పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మరికల్ మండల కేంద్రంలోని వైయస్సార్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన లంబడి తిరుపతయ్య వివాహం వేడుకల్లో జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ హాజరయ్యారు.



# తెలంగాణ బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థులకు తైక్వాండో మార్షల్ ఆర్ట్స్ శిక్షణ నిచ్చిన గ్రాండ్ మాస్టర్ మనోహర్







నగర నిజం తాండూర్ ప్రతినిధి ఫిబ్రవరి 3:నేటి సమాజంలో బాలికలకు తైక్వాండో మార్షల్ ఆర్ట్స్ ఎంతగానో ఉపయోగపడుతుంద ని గ్రాండ్ మాస్టర్ మనోహర్ అన్నారు. సోమవారం వికారాబాద్ జిల్లా తాండూర్ శివారు ఖంజాపూర్ గేట్ సమీపంలో తెలంగాణ బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థులకు ప్రిన్సిపల్ ప్రవీణ ఆధ్వర్యంలో తైక్వాండో శిక్షకులువిద్యార్థుల ముందు మార్షల్ ఆర్ట్స్ విన్యాసాలు ప్రదర్శించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు తైక్వాండో మార్షల్ ఆర్ట్స్ శిక్షణ ఇచ్చారు. సెల్ఫ్ డిఫెన్స్, త్రోస్, లాక్స్, అఖిడొవ లాక్స్, జూడో, నూన్ చాక్, స్టిక్, తదితర రకరకాల శిక్షణనిచ్చారు.ఈ కార్యక్రమంలో పిఈటి అఖిల, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, మాస్టర్లు కుశాల్, ప్రశాంత్, సోహెల్, హుస్నా, డి.జ్యోతి, జర్నలిస్టులు సాక్షి రామకృష్ణ, కానుక నర్సిములు, నగర నిజం రామలింగం, విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ బీరప్ప స్వామికి ఘనంగా పూజలు

• రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు హాజరైన శివకుమార్ రెడ్డి





నారాయణపేట ఫిబ్రవరి 3, (నగర నిజం ):నారాయణపేటజిల్లాలోని మరికల్ మండల పరిధిలోని మాధవరం గ్రామంలో సోమవారం శ్రీశ్రీశ్రీ బీరప్ప స్వామి కి ఘనంగా పూజా కార్యక్రమాలను గ్రామస్తుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కుంభం శివకుమార్ రెడ్డి హాజరయ్యారు. స్వామివారికి ఘనంగా పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సూర్య మోహన్ రెడ్డి, గొల్ల కృష్ణయ్య,కాంగ్రెస్ పార్టీ మరికల్ మండల అధ్యక్షులు బెలగుంది వీరన్న, హరీష్ కుమార్, గోవర్ధన్, టైసన్ రాఘవేంద్ర, పెంట మీద రాఘవేంద్ర,ఎల్ రాములు, చెన్నయ్య, అన్వర్, గొల్ల రాజు, తదితరులు పాల్గొన్నారు.
న్యూస్ సెండ్

# అజీజ్ నగర్ పాత గ్రామ పంచాయతీలో మొయినాబాద్ మునిసిపాలిటీ తాత్కాలిక కార్యాలయం మొయినాబాద్ కమీషనర్ ఖాజామొహియుద్దీన్



మొయినాబాద్,03(నగర నిజం): నూతనంగా ఏర్పడిన మొయినాబాద్ మున్సిపాలిటీ పరిపాలన కార్యాలయాన్ని తాత్కలికంగా అజీజ్ నగర్ పాత గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేయడం జరిగిందని మొయినాబాద్ కమీషనర్ ఖాజామొహియుద్దీన్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని ఎన్కెపల్లి, ముర్తుజాగూడ గ్రామాలను ఆయన పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మొయినాబాద్ పురపాలక సంఘం అజీజ్నగర్ కార్యాలయంలో అజీజ్నగర్ గ్రామానికి పలువురు నాయకులు, గ్రామస్తులు కలిసి ఆయనను మర్యాదపూర్వకంగా సన్మానించారు. ఈ సందర్భంగా కమీషనర్ ఖాజామొహియుద్దీన్ మాట్లాడుతూ అభివృద్ధి కోసం అందరూ సహకరించాలని తెలిపారు. మండలంలో మొయినాబాద్ మున్సిపాలిటీగా ఏర్పడిన గ్రామ పంచాయతీలు పెద్దమంగళారం, చిలుకూరు, మొయినాబాద్, హిమాయత్నగర్, అజీజ్నగర్, ఎన్కెపల్లి, ముర్తుజాగూడ, సురంగల్ ఈ గ్రామాలకు సంబంధించిన మున్సిపాలిటీల పరిపాలన తాత్కలికంగా అజీజ్నగర్ పురపాలక సంఘం కార్యాలయం నుంచి కొనసాగుతుందని తెలిపారు. కమిషనర్ను సన్మానించిన వారిలో నాయకులు మంగలి రాములు, అద్వానీ, అల్లం సుధాకర్రెడ్డి, శ్రీశైలం తదితరులున్నారు.

# గాజులరామారంలో ప్రభుత్వ భూములను కాపాడండి

• బిజెపి నాయకులు నల్లా జయశంకర్ గౌడ్.



కుత్బుల్లాపూర్,ఫిబ్రవరి 3, ( నగర నిజం ): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని గాజులరామారం సర్వేనెంబర్ 329 /1లో ఉన్న ప్రభుత్వ భూమి ని అక్రమార్కులు భూకబ్జాదారులు పార్టీల పేరు చెప్పుకొని ప్లాట్లుగా చేసి అమాయకమైన ప్రజలకు విక్రయిస్తున్నారని బిజెపి నేత నల్ల జయశంకర్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు అనంతరం వారు మాట్లాడుతూ అమాయకులైన పేద ప్రజలకు కబ్జా కూరల వలలో చిక్కుకొని మోసపోతున్నారని అధికారులు తక్షణమే స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు అన్యక్రాంతమవుతున్న ప్రభుత్వ భూమిని కాపాడాలని హైడ్రా కమిషనర్ ను కోరారు.

# వసంత పంచమి సరస్వతీ దేవికి ఎన్.టి.ఆర్. కళాశాలలో పూజా ఎన్టీఆర్ విద్యా సంస్థల డీన్ రామారావు




మొయినాబాద్,03(నగర నిజం): వసంత పంచమి సరస్వతీ దేవికి దేశమంతటా పూజా పండుగను నిర్వహించుకోవడం సంబరమని ఎన్టిఆర్ విద్యా సంస్థల డీన్ రామారావు అన్నారు. సోమవారం వసంత పంచమి పురస్కరించుకోని ఎన్టీఆర్ విద్యా సంస్థల్లో అధ్యాపకులు, విద్యార్థులు కలిసి సరస్వతీ దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సరస్వతీ దేవి చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు చేశారు. డీన్ రామారావు మాట్లాడుతూ విద్యతోనే ఆర్థికాభివృద్ధి సాధ్యమని సూచించారు. అందుకే విద్యలేని వారు వింత పశువుగా సామేత రావడం జరిగిందన్నారు. సరస్వతీ నమస్తూభ్యం, వరదే కామరూపిని అన్నారు. శాంతరూపే శశిధరే సర్వయోగే నమోనమహ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మట్టయ్య, సురేష్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# తెలంగాణ విశ్వకర్మల అభ్యున్నతికి పాలకుల విముఖత

**బిఆర్ఎస్ పాలనలోనే తెలంగాణ విశ్వకర్మల అభ్యున్నతికి తోడ్పాటు అందించాం : ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్**
**రాజకీయ సమీకరణలు ఏవైనా సరే....విశ్వకర్మల అభ్యున్నతికి పాటుపడతాం : తల్లోజు ఆచారి**
**విశ్వకర్మల, మనమయ అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వ చేయూతకై పోరాడుతాం: సుంకోజు కృష్ణమాచారి**

**తెలంగాణ రాష్ట్ర విశ్వకర్మ మనుమయ సంఘం (కమ్మరి, వడ్రంగి చేతి వృత్తుల సేవా సంస్థ) ఆధ్వరంలో**
**40వ సంవత్సర వార్షికోత్సవ క్యాలెండర్ ఆవిష్కరణ తెలంగాణ విశ్వకర్మ కమ్మరి వడ్రంగుల చారిటబుల్ ట్రస్ట్ ఆవిర్భావోత్సవం**







ఎల్బీనగర్, ఫిబ్రవరి3(నగరనిజం): తెలంగాణ రాష్ట్రంలో కులవృత్తులపై ఆధారపడి జీవిస్తున్నటువంటి విశ్వకర్మల, మనమయ అభ్యున్నతికి బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే తోడ్పాటు లభించిందని విశ్రాంత ఐపీఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం ఎల్బీనగర్ నియోజకవర్గం హస్తినాపురం డివిజన్ కేకే గార్డెన్‌లో తెలంగాణ రాష్ట్ర విశ్వకర్మ మనుమయ సంఘం(కమ్మరి, వడ్రంగి చేతి వృత్తుల సేవా సంస్థ) ఆధ్వర్యంలో నిర్వహించిన 40వ వార్షికోత్సవ క్యాలెండర్ ఆవిష్కరణ,తెలంగాణ విశ్వకర్మ కమ్మరి వడ్రంగుల చారిటబుల్ ట్రస్ట్ ఆవిర్భావోత్సవం కార్యక్రమానికి విశ్రాంత ఐపీఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ,తల్లోజు ఆచారి, సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుంకోజు కృష్ణమాచారి, రాష్ట్ర సంఘం ప్రతినిధులు టి శ్రీరాములు చారి, కే గణేష్ చారి, వై బాలాచారి, జి శ్రీనివాసులు చారి, ఎన్ భాస్కరాచారి, ఎం శంకరాచారి, ఎస్ రమేష్ చారి, ఎం బాలాచారి, జి బ్రహ్మచారి తదితర ప్రముఖులతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘం నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ...... తెలంగాణ రాష్ట్రంలో విశ్వకర్మలు ఎదుర్కొంటున్న సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని వారు ముక్తకంఠంతో డిమాండ్ చేశారు. రాజకీయ సమీకరణాలు ఏవైనా ఉన్నప్పటికీ దయనీయ జీవనం గడుపుతున్నటువంటి, కులవృత్తిని జీవనాధారంగా కొనసాగిస్తున్నటువంటి విశ్వకర్మల అభ్యున్నతికి ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని వారు కోరారు. రాష్ట్రంలో విశ్వకర్మలకు కనీస ప్రభుత్వ పథకాలు కూడా అందడం లేదని, మరోవైపు అధికారులు కట్ట మిషన్లకు లైసెన్సు లేవని కోరుకుంటూ సీజ్ చేయడం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు. ఇతర కులాలకు కులవృత్తిదారులకు ఏ విధమైనటువంటి సహకారం అందిస్తున్నారో విశ్వకర్మలకు కూడా అదే విధమైనటువంటి తోడ్పాటు అందించాలని వారు డిమాండ్ చేశారు.సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుంకోజు కృష్ణమాచారి మాట్లడూతూ..కమ్మరి వడ్రంగు మిషన్లో చేతుల పడి ఇబ్బంది కరంగా అవుతుంటే ప్రభుత్వం కూడా ఆదుకుంటలేదు, కానీ మేము మా సంఘంలో అందరూ వారికి చేతులు మిషన్లు చేతుల పడి ఇబ్బంది కలవుతుంటే ఏ ప్రభుత్వం కూడా ఆదుకోవడం లేదు. మా వాళ్ళకి ఇబ్బందులు అవుతూనే మా సంఘం ద్వారా కమ్మరి, వడ్రంగి చేతి వృత్తుల సోదరులందరికీ మా సంఘం ద్వారా ఆర్థిక సహాయం అందిస్తాము. అది ఏమాత్రం వాళ్లకు భరోసా కలిగివ్వడం లేదు.విశ్వకర్మ కమ్మరి వడ్రంగులు ట్రస్టు ద్వారా భవన నిర్మాణ గుర్తింపు ఐదు సంవత్సరాలు ఉచితంగా ఇన్సూరెన్స్ ఇవ్వాలని మేము నిర్ణయించాము.. దాంట్లో ఇవాళ భాగంగా చాలామంది అప్లికేషన్ ఇచ్చారు. వీళ్ళందరికీ ఇప్పిస్తాము రాబోయే రోజుల్లో కూడా మా కమ్మరి వడ్రంగుల విశ్వకర్మల మూడు రోజుల్లో వాళ్లకు ఫోన్లు చేసి ఇవ్వడానికి రెడీగా ఉన్నాము.దాంతో పాటు దీని మీద అవగాహన ఉన్న వాళ్ళు తీసుకొని పక్క వారు కూడా పదిమందికి చెప్పి ఈ ట్రస్ట్ ద్వారా ఇప్పిడానికి మా వంతు కృషి చేస్తామని కోరుకుంటున్నాను...ఆదేవిధంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఉచిత వైద్యం, పింఛన్లు, విశ్వకర్మ ఫెడరేషన్ ఏర్పాటు చేయాలని, ఎందుకు తగ్గట్టుగానే నిధులు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. విశ్వకర్మలకు తోడ్పాటు అందించడంలో భాగంగా సంఘం తరఫున తామే ట్రస్ట్ ను ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సుంకోజు కృష్ణమాచారి తెలిపారు. ట్రస్టు ద్వారా నిరుపేదలైనటువంటి విశ్వకర్మలకు ఉచితంగా భవన నిర్మాణ కార్డులు అందించడంతోపాటు ఆపద సమయంలో సహాయ సహకారాలు అందించడానికి ట్రస్ట్ ను ఏర్పాటు చేసుకోవడం జరిగిందని వారు తెలిపారు. విశ్వకర్మల సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించకుంటే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రాబోవు అన్ని ఎన్నికల్లో విశ్వకర్మలను పోటీకి దిగుతామని, దింపుతామని వారు హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమకు తగిన విధంగా గుర్తింపు ఇవ్వడంతో పాటు ప్రోత్సాహకాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విశ్వకర్మలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.





# శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయంలో ఘనంగా శివపార్వతుల కళ్యాణం, వసంత పంచమి వేడుకలు





ఆర్కేపురం/నగర నిజం : ఆర్కే పురం డివిజన్ పరిధిలోని టెలిఫోన్ కాలనీలోని శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయంలో శ్రీ హంపి విరుపాక్ష విద్యారణ్య భారతి స్వామి వారి సమక్షంలో జరుగుతున్న పుష్కర కుంభాభిషేక మహొత్సవములు ఐదు రోజులో భాగంగా నాల్గవ రోజు హెూమాలు, సూర్య నమస్కారాలు, వసంత పంచమి సందర్భంగా అక్షరాభ్యాస కార్యక్రమం, శివపార్వతుల కళ్యాణం ఎంతో భక్తి శ్రద్ధలతో జరిగాయి. భక్తులతో ఆలయం కిక్కిరిసిపోయింది. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వరప్రసాద్, సెక్రెటరీ ప్రభాకర్ రెడ్డి, కోశాధికారి రాములు, ఆర్గనైజింగ్ సెక్రటరీ రాఘవేంద్ర సాయి, ఆలయ అడ్వైజర్స్ అరవింద్, రమణయ్య, నాగేశ్వరావు, పాల్గొన్నారు.

# బీసీ కులగనున తీర్మానం, ఎస్సీ వర్గీకరణ ఒక డ్రామా





బడంగ్పేట్ ఫిబ్రవరి 3 (నగర నిజం)బిసి కులగనన తీర్మానం,ఎస్సీ వర్గీకరణ తీర్మానం అనేది ఒక నాటకమని ఎమ్మెల్యే సబితా రెడ్డి తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గంమీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లోని నాలుగవ డివిజన్ రాఘవేంద్ర నగర్ కాలనీలో కమ్యూనిటీ హాల్ భవనాని ప్రారంభించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి.సర్వేలతో, డైవర్షన్ పాలిటిక్స్ తో కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తుందని సమస్యలను పరిష్కరించే ప్రయత్నం కాంగ్రెస్ ప్రభుత్వం చేయడం లేదని తెలిపారు.ముఖ్యమంత్రి మాటలకు,అమలు చేసే విధానంలో చాలా తేడా ఉందని ముఖ్యమంత్రి ఒక మాట చెప్తే జీవో అయిపోవాలని కానీ అలా జరగడం లేదని సబితా ఇంద్రారెడ్డి తెలిపారు.కాంగ్రెస్ ప్రకటించిన పథకాలు అన్ని డ్రామా అని ప్రజలు అన్నీ గమనిస్తున్నారని అన్నారు.గ్రామపంచాయతీ ఎన్నికల దృష్టిలో పెట్టుకుని కాంగ్రెస్ ప్రభుత్వం పథకాల పేరుతో హడావిడి చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కమిషనర్ జ్ఞానేశ్వర్, 4 వ వార్డ్ మాజీ కార్పొరేటర్ పద్మ అంజయ్య 3వ వార్డు కంటెస్టెంట్ కార్పొరేటర్ బాలరాజ్, మాజీ కార్పొరేటర్లు ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్, సిద్దాల లావణ్య, లాడ్జ్ బీరప్ప, టిఆర్ఎస్ నాయకులు భూపేష్ గౌడ్, శ్రీనివాస్ నాయక్, పలు కాలినవాసులు పాల్గొన్నారు.



# మన్సురాబాద్లోని సహారా ఎస్టేట్ దారిలో ఘనంగా శ్రీనివాస ఎలక్ట్రికల్స్ ప్రారంభోత్సవం



మనసురాబాద్/నగర నిజం : మన్సురాబాద్ డివిజన్ పరిధి సహారా ఎస్టేట్ వెళ్లే దారిలో నాగార్జున స్కూల్ పక్కన ప్రొప్రైటర్ గంగాధరి శ్రీనివాస్ ప్రజాపతి నేతృత్వంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీనివాస ఎలక్ట్రికల్స్ ను ముఖ్య అతిథులుగా విచ్చేసిన స్థానిక కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి సోమవారం నాడు ఘనంగా ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా గంగాధరి శ్రీనివాస్ ప్రజాపతి మాట్లాడుతూ తమ ఆహ్వానాన్ని మన్నించి ఇక్కడికి విచ్చేసి ప్రారంభోత్సవం చేసిన కొప్పుల నరసింహారెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మా వద్ద అన్ని రకాలైన బ్రాండెడ్ ఎలక్ట్రికల్ ఐటమ్స్ క్వాలిటీతో వారంటీతో అందుబాటు ధరల్లో లభిస్తాయని అన్నారు. ఇది మా రెండో బ్రాంచ్ ని, మీ ఆశీర్వాదాలు ఇలాగే ఉంటే మరిన్ని బ్రాంచ్ లు నెలకొల్పి మంచి ఎలక్ట్రిక్ ఐటమ్స్ అందజేస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే తమ వద్ద సేల్స్ తో పాటు సర్వీస్ కూడా ఇక్కడే ఉంటుందని, ఎవరికైనా కావాలనుకుంటే హెూమ్ సర్వీస్ కూడా అందజేస్తామన్నారు. మరిన్ని వివరాల కొరకు గూగుల్లో శ్రీనివాస ఎలక్ట్రికల్ అని సెర్చ్ చేస్తే తెలుస్తాయని, ఫోన్ ద్వారా అయితే 9940172688 నెంబర్ కు సంప్రదించాల్సిందిగా కోరారు.




# కాంగ్రెస్ నాయకులపై పద్ధతిగా మాట్లాడితే మంచిది కాంగ్రెస్ సీనియర్‌నాయకుడు నవ్వారు మల్లారెడ్డి



బడంగ్పేట్ ఫిబ్రవరి 3 (నగర నిజం)మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 24 వ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ నవార్ మల్లారెడ్డి, బడంగ్పేట్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ బోయపల్లి గోవర్ధన్ రెడ్డి లు పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు విలేకరులతో మాట్లాడుతూ బడంగ్పేట్ కార్పొరేషన్ లోని 26వ డివిజన్ లో ఆదివారం ఉదయం మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి శ్రీ శ్రీ హెూమ్స్ లో పర్యటించారు. కాలనీవాసుల డబ్బులతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు అలాగే అంతకుముందు బడంగ్పేట్ మేయర్ ప్రారంభించిన జిమ్మును రెండవసారి ప్రారంభించడానికి మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి వచ్చారు. వాటితో మాకు ఎలాంటి అభ్యంతరం లేదని వారు అన్నారు. శ్రీశ్రీ హెూమ్స్ కాలనీలో మాజీ మంత్రి నీతిమాలిన రాజకీయం మాట్లాడడం సబబు కాదని వారు ఏద్దేవ చేశారు. సభ్యత సంస్కారం లేకుండా మా మహేశ్వరం కాంగ్రెస్ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డిని నాకంటే 60 వేల ఓట్లు తక్కువ వచ్చిన వాడికి నా మీద ఓడిపోయిన వానికి SDF నిధులు ఎలా ఇస్తారు అనే భాషను మాట్లాడడం మీకు సబబు కాదని మా నాయకుడిని విమర్శించే హక్కు మీకు లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ ఫండ్స్ ఎవరు తెస్తే మీకేంది కార్పొరేషన్ లోని డివిజన్లు అభివృద్ధి ముఖ్యం అని వారు తెలిపారు. ఆల్మాస్గూడలో గ్రీన్ జోన్ సమస్య ఉండడంతో ఎమ్మెల్యే ఎలక్షన్స్ సమీపించడంతో అల్మాస్గూడ డివిజన్ల ఓట్లు టిఆర్ఎస్ పార్టీకే పడాలని గ్రీన్ జోన్ ఎత్తివేసామని నామమాత్రం జీవో తీసుకొచ్చి సంబరాలు చేసుకున్నారని వారు తెలిపారు. అంతకుముందు ఐదు సంవత్సరాలు మంత్రిగా ఉండి ఎంత అభివృద్ధి చేశావో శ్వేత పత్రం విడుదల చేయాలని వారు కోరారు. మీ అండదండలతో మీ అనుచరులు సుందరీకరణ పేరుతో పార్కులు, చెరువులలో ఎంత సంపాదించారో ప్రభుత్వ భూములు, ఎన్ని కబ్జా చేశారో మీ అనుచర్ల అవనీతి భాగవతాలు అందరికీ తెలిసిన విషయమే, తెలంగాణ రాష్ట్రంలో గత పది సంవత్సరాలుగా టిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అవినీతి భాగోతాల కారణంగా ప్రజలు మిమ్ములను మీ పాలను విసుగెత్తి మీకు తగిన గుణపాఠం చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఆరు గ్యారెంటీలను నమ్మి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓట్లు వేసి కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టం కట్టారు. ఈ ప్రభుత్వం ప్రజల పాలన ప్రజల వద్దకే పాలకులు వచ్చి ప్రజల సమస్యలు తెలుసుకొని మా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు ఓర్వలేక సబితా ఇంద్రారెడ్డి చేస్తున్న విమర్శలు మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీధర్ రెడ్డి, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# వసంత పంచమి సందర్భంగా అమ్మ వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి




దిల్సుఖ్నగర్ ఫిబ్రవరి 3 ( నగర నిజం)పుష్కర కుంభాభిషేక మహోత్సవం సందర్భంగా ఆర్కే పురం డివిజన్ లో ఉన్న శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయం లో వసంత పంచమి సందర్భం గా అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి దేవాలయం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాలుగో తేదీ వరకు పుష్కర కుంభాభిషేకం మహోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.అక్షరాభ్యాసం సందర్భంగా తల్లిదండ్రులు తమ చిన్నారులను తీసుకొచ్చి ఈ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కాగలకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

# వసంత పంచమి సందర్భంగా విద్యావర్ధిని పాఠశాలలో చిన్నారులతో కలిసి అక్షరాభ్యాసం



బడంగ్పేట్ ఫిబ్రవరి 3 (నగర నిజం) :మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లోని విద్యావర్ధని స్కూల్ లో వసంత పంచమి సందర్భంగా చిన్నారులతో అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. అక్షరాభ్యాస కార్యక్రమంలో చిన్నారుల తో కలిసి తల్లిదండ్రులు పాల్గొన్నారు.విద్యావర్ధని స్కూల్ లో చదువు తో పాటు సాంస్కృతి కార్యక్రమాలు, కల్చరల్ ఆక్టివిటీస్ నిర్వహిస్తామని ప్రిన్సిపాల్ వీణ రాజేశ్ తెలిపారు.5 వ తేదీ వరకు అడ్మిషన్ ఫ్రీ ఉచితంగా ఉంటుందని ప్రిన్సిపాల్ తెలిపారు. తల్లిదండ్రులు ఒక సారి తమ స్కూలును విజిట్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యావర్ధిని పాఠశాల టీచర్స్ బాల బాలికల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# Ghmc మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్స్ తొలగింపు: బొడ్డు బిక్షపతి గౌడ్




రంగారెడ్డి ఫిబ్రవరి 3 (నగర నిజం) : టీపీసీసీ లీగల్ సెల్ రంగారెడ్డి జిల్లా చైర్మన్ బొడ్డు బిక్షపతి గౌడ్ ఇచ్చిన వినతిపత్రంనికి జవాబుగా తెలంగాణ లా సెక్రటరీ రెండ్ల తిరుపతి తెలంగాణ రాష్ట్రం లోని అన్ని రకాల స్టాండింగ్ కౌనసెల్స్ ghmc, మున్సిపల్ మొదలగు లా సెక్రటరీ పరిది లోని trs గవర్నమెంట్ లో నియమించిన అందరిని ఒక నెల గౌరవ వేతనం ఇస్తూ ఇన్స్ట్రక్షన్ 9 of తెలంగాణ లా ఆఫీసర్స్ ప్రకారం 14/11/2024 లో తొలగించినట్లు గా తెలిపినారు. G.o. నంబర్స్ 603 నుండి 762 వరకు విడుదల చేసి ప్రతి అభ్యర్థి కి వ్యక్తిగతంగా, అడ్వకేట్ జనరల్ గార్కి, అదనపు అడ్వకేట్ జనరల్ గారికి, తెలంగాణ లోని అందరూ జిల్లా జడ్జికు, అందరూ జిల్లా కలెక్టర్ లకు పంపడం జరిగింది అని తెల్పినారు. కావున ఇట్టి విషయం పై తగిన చర్యలు తీసుకొనుటకు అడ్వకేట్ జనరల్ గారిని, అదనపు అడ్వకేట్ జనరల్ గారిని, రంగారెడ్డి జిల్లా గవర్నమెంట్ ప్లీడర్ గారిని మరియు రంగారెడ్డి జిల్లా జడ్జి గారిని కలువగా వెంటనే తగిన చర్యలు తీసుకుంటామని తెలియచేసినారు.ఈ కార్యక్రమం లో టీపీసీసీ లీగల్ సెల్ రంగారెడ్డి జిల్లా చైర్మన్ బొడ్డు బిక్షపతి గౌడ్, గవర్నమెంట్ ప్లీడర్ రాజకుమార్, వైస్ చైర్మన్స్ తిప్పరెడ్డి పుల్లారెడ్డి, కుచన జయరాజ్, కన్వీనర్ గౌరిగే పవన్, లీగల్ సెల్ సభ్యులు రమేష్ రెడ్డి, బాధగోని నరేందర్ గౌడ్, ముకేశ్ దుబే మరియు ఇతర న్యాయవాదులు పాలుగోన్నారు.

# ఫిబ్రవరి 7వ తేదీ నిర్వహించే ఏబిసిడి వర్గీకరణ కార్యక్రమం విజయవంతం చేయాలి



సికింద్రాబాద్/ నగరనిజం: ఏబిసిడి వర్గీకరణకు ఫిబ్రవరి 7వ తేదీ నిర్వహించే కార్యక్రమం విజయవంతం చేయాలని శాంతి నగర్ బస్ స్టాప్ నుండి లాలాపేట్ ఉప్మీబాయి పాదయాత్ర చేశారు. ముఖ్య అతిథిగా దరువు యేలన్న హాజరయ్యారు.ఆనంతరం ముఖ్యమైన నాయకులు, కుల పెద్దలతో సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ... మాదిగ రిజర్వేషన్ ఏబిసిడి వర్గీకరణ ఏర్పాటు కొరకై ఫిబ్రవరి 7వ తేదీన నిర్వహించే కార్యక్రమాన్ని భారీ విజయవంతం చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో గీత దయాకర్, పాకాల నాగరాజ్, , మణెమ్మ , కుమార్ షాను, ఎర్ర నాగరాజ్, మణెమ్మ, గాయత్రి, పద్మ, విజయ కుమారి, కమిటీ సభ్యులు, కాలనీ పెద్దలు, బస్తీ వాసులు, కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# సికింద్రాబాద్ కంటెస్టెంట్ ఎమ్మెల్యే ఆదం సంతోష్ కుమార్ చొరవతో... బోయిన్పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా ఆమెర్ నియామకం





సికింద్రాబాద్ బ్యూరో, బండ యాదగిరి, ఫిబ్రవరి 3 ,( నగర నిజం): బోయిన్పల్లి మార్కెట్ కమిటీ లో అడ్డగుట్ట డివిజన్, నార్త్ లాలాగూడ కి చెందిన ఆమెర్ కి డైరెక్టర్ నామినేటెడ్ పదవి, సికింద్రాబాద్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆదం సంతోష్ కుమార్ చొరవతో లభించింది. ఈ యొక్క కార్యక్రమంలో ఆదం సంతోష్ కుమార్, అదం సృజన్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీలో కష్టపడే వారికి గుర్తింపు ఉంటుందని తెలిపారు, సికింద్రాబాద్ నియోజకవర్గంలో టిఆర్ఎస్ గత పది ఏళ్లుగా డివిజన్ కమిటీలు గాని, నామినేటెడ్ పదవులు గాని పంపిణీ చేయలేదు. కేవలం తన కుటుంబానికి మాత్రమే ఐదు డివిజన్లు అప్పచెప్పారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే డివిజన్ కమిటీలు. నామినేటెడ్ పదవులు, నియామకాలు జరుగుతాయని గంటా పదంగా తెలిపారు. నియోజకవర్గంలో కష్టపడే ప్రతి కార్యకర్తకు సికింద్రాబాద్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆదం సంతోష్ కుమార్ ద్వారా తగిన గుర్తింపు. ఉంటుందని ఆదం సృజన్ కుమార్ తెలిపారు. అలాగే తార్నాక డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ అమర్నాథ్ గౌడ్ మాట్లాడుతూ... కార్యకర్తలకు తగిన గుర్తింపు కొరకు ఆదం సంతోష్ కుమార్ ఇన్చార్జ్ మంత్రి నుండి మొదలుకొని ముఖ్యమంత్రి వరకు వెళ్లి కార్యకర్తలకు గుర్తింపు తెచ్చే మంచి మనసున్న మనిషి అని మనకు దొరకటం మన అదృష్టం అని తెలిపారు. అడ్డగుట్ట డివిజన్ అధ్యక్షులు గణేష్ యాదవ్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం కేటాయించిన నిధులు ద్వారానే ఈరోజు సిసి రోడ్లు గాని, పైప్ లైన్లు గాని, డ్రైనేజీ పైపులైన్లు గాని, ఇంకా అనేక అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఈ యొక్క గౌరవం కేవలం ఆదం సంతోష్ కుమార్ కి దక్కుతుందన్నారు. అలాగే సీనియర్ కాంగ్రెస్ నాయకులు జలంధర్ రెడ్డి మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క డివిజన్ కమిటీ కూడా వేయలేని పరిస్థితిని నేను చూశానని తెలిపారు. కార్యకర్తకు కాంగ్రెస్లోనే గుర్తింపు ఉంటుందని ప్రతి ఒక్కరూ నియోజకవర్గంలో రాబోయే ఎన్నికల్లో బలోపేతం చేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలన్నారు. అబ్దుల్ నిసార్ మాట్లాడుతూ... సికింద్రాబాద్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆదం సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో కార్యకర్తలకు తగిన గుర్తింపు ఇస్తున్నందుకు గర్వంగా ఉందన్నారు. అలాగే రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీని నియోజకవర్గంలో బలోపేతం చేయడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో అబ్దుల్ నిసార్,సంతోష్ యాదవ్, జలీల్ భాయ్, శాంతినగర్ కిరణ్ కుమార్, యాదుల్లా, దొమ్మాటి శివకుమార్, ఫ్రాన్సిస్, జునైద్, మహమ్మద్ ఖలీల్, కోటి, అరుణ్ కుమార్, హమీద్, ఆరిఫ్, రవికుమార్, మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సికింద్రాబాద్ కంటెస్టెంట్ ఎమ్మెల్యే ఆదం సంతోష్ కుమార్ చొరవతో...బోయిన్ పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా ఆమెర్ నియామకం





సికింద్రాబాద్ బ్యూరో, బండ యాదగిరి, ఫిబ్రవరి 3 ,( నగర నిజం): బోయిన్ పల్లి మార్కెట్ కమిటీ లో అడ్డగుట్ట డివిజన్, నార్త్ లాలాగూడకి చెందిన ఆమెర్‌కి డైరెక్టర్ నామినేటెడ్ పదవి, సికింద్రాబాద్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆదం సంతోష్ కుమార్ చొరవతో లభించింది. ఈయొక్క కార్యక్రమంలో ఆదం సంతోష్ కుమార్, ఆదం సృజన్ కుమార్, ఆదం భరత్ కుమార్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడే వారికి గుర్తింపు ఉంటుందని తెలిపారు. సికింద్రాబాద్ నియోజకవర్గంలో టిఆర్ఎస్ గత పది ఏళ్లుగా డివిజన్ కమిటీలు గాని, నామినేటెడ్ పదవులు గాని పంపిణీ చేయలేదు. కేవలం తన కుటుంబానికి మాత్రమే ఐదు డివిజన్లు అప్పచెప్పారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే డివిజన్ కమిటీలు, నామినేటెడ్ పదవులు, నియామకాలు జరుగుతాయని గంటా పదంగా తెలిపారు. నియోజకవర్గంలో కష్టపడే ప్రతి కార్యకర్తకు సికింద్రాబాద్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆదం సంతోష్ కుమార్ ద్వారా తగిన గుర్తింపు ఉంటుందని ఆదం సృజన్ కుమార్ తెలిపారు. అలాగే తార్నాక డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ అమర్నాథ్ గౌడ్ మాట్లాడుతూ కార్యకర్తలకు తగిన గుర్తింపు కొరకు ఆదం సంతోష్ కుమార్ ఇన్చార్జ్ మంత్రి నుండి మొదలుకొని ముఖ్యమంత్రి వరకు వెళ్లి కార్యకర్తలకు గుర్తింపు తెచ్చే మంచి మనసున్న మనిషి అని మనకు దొరకటం మన అదృష్టం అని తెలిపారు. అడ్డగుట్ట డివిజన్ అధ్యక్షులు గణేష్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కేటాయించిన నిధులు ద్వారానే ఈరోజు సిసి రోడ్లు గాని, పైప్ లైన్లు గాని, డ్రైనేజీ పైపులైన్లు గాని, ఇంకా అనేక అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఈ యొక్క గౌరవం కేవలం ఆదం సంతోష్ కుమార్ కి దక్కుతుందన్నారు.అలాగే సీనియర్ కాంగ్రెస్ నాయకులు జలంధర్ రెడ్డి మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క డివిజన్ కమిటీ కూడా వేయలేని పరిస్థితిని నేను చూశానని తెలిపారు. కార్యకర్తకు కాంగ్రెస్లోనే గుర్తింపు ఉంటుందని ప్రతి ఒక్కరూ నియోజకవర్గంలో రాబోయే ఎన్నికల్లో బలోపేతం చేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలన్నారు. దొమ్మాటి శివకుమార్ మాట్లాడుతూ సికింద్రాబాద్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆదం సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో కార్యకర్తలకు తగిన గుర్తింపు ఇస్తున్నందుకు గర్వంగా ఉందన్నారు. అలాగే రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీని నియోజకవర్గంలో బలోపేతం చేయడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో సంతోష్ యాదవ్, జలీల్ భాయ్, శాంతినగర్ కిరణ్ కుమార్,శ్రీనివాస్,యాదుల్లా,అబ్దుల్ నిసార్, ఫ్రాన్సిస్, జునైద్, మహమ్మద్ ఖలీల్, కోటి, అరుణ్ కుమార్, హమీద్, ఆరిఫ్, రవికుమార్, మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సైదాబాద్ డివిజన్ బీజేపీ నూతన అధ్యక్షుడిగా సూరజ్



సైదాబాద్/నగరనిజం:
బీజేపీ సైదాబాద్ డివిజన్ అధ్యక్షుడిగా సూరజ్ నియమితులయ్యారు.ఈ విషయాన్ని పార్టీ భాగ్యనగర్ జిల్లా పరిశీలకులు బంగారు శృతి నియామక పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సూరజ్ మాట్లాడుతూ,తన సేవలను గుర్తించి డివిజన్ బాధ్యతలు అప్పజెప్పడం ఆనందంగా ఉందన్నారు. బీజేపీ పెద్దల నమ్మకాన్ని నిలబెడతానని అన్నారు. సమష్టిగా పనిచేసి డివిజన్ లో పార్టీని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు.సూరజ్ విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ నా పై నమ్మకం ఉంచి ఈ బాధ్యతని అప్పగించిన బీజేపీ మలక్పేట్ కమిటీకి భాగ్యనగర్ జిల్లా కమిటీకి ధన్యవాదాలు తెలిపారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ ప్రజావాణి కార్యక్రమంలో (61 ) ఫిర్యాదులు



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా/నగరనిజం: జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యల అర్జీలను డిఆర్ఓ హరిప్రియతో కలిసి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డిలు స్వీకరించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో (61 ) ఫిర్యాదులు అందాయన్నారు. సంబంధిత శాఖల జిల్లా అధికారులు స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టరు సూచించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ... వివిధ శాఖలలో ప్రజా సమస్యలను సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని,అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లా జిల్లా కలెక్టరేట్‌లో ప్రజావాణికి (62) ఫిర్యాదులు



రంగారెడ్డి జిల్లా/నగరనిజం: సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (62) ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ సి,నారాయణ రెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.రెవెన్యూ శాఖ- 44, ఇతర శాఖలు - 18, మొత్తం 62 దరఖస్తులు అందాయి. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# యూనియన్ బడ్జెట్- 2025 అవగాహన సదస్సు



హయత్ నగర్,/నగరనిజం: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల, హయత్ నగర్, రంగారెడ్డి. కళాశాలలోని వాణిజ్య శాస్త్రం, ఆర్థిక శాస్త్రం, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, రాజనీతి శాస్త్రాలు, విభాగాల ఆద్వర్యంలో యూనియన్ బడ్జెట్-2025 పై సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా. సురేష్ బాబు అధ్యక్షత వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా ఫెలో ఆఫ్ ఛార్టర్డ్ అకౌంటెంట్, నర్సింగమ్ మాట్లాడుతూ యూనియన్ బడ్జెట్ - 2025 కేటాయింపులు, ఆదాయం పన్ను స్లాబుల గురించి, వికసిత భారత్ గురించి వివరించడం జరిగింది. ప్రస్తుత బడ్జెట్ వేతన జీవులకు ఊరటనిచ్చిందని రైతులకు రుణ లభ్యత అవకాశాలు పెంచిందని ఉన్నత విద్యాసంస్థలలో ఎక్కువ మందికి ప్రవేశానికి అవకాశం కల్పించింది, క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు ఉపయోగపడుతూ మొత్తంగా సంక్షేమము అభివృద్ధి సమ్మిళితంగా ఉంది. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధ్యాపకులు హజరైనారు. అందులో భాగంగా కళాశాల విద్యార్థులకు క్రిజ్ పోటీలను నిర్వహించి బహుమతులను అందించారు. ఈ కార్యాక్రమ సమన్వయ కర్త డా.సుబ్రహ్మణ్యం , ఇతర అద్యాపకులు శ్రీనివాసరెడ్డి, ,ఇందిర, డా. గీత, డా. శారదాదేవి, బాల, మహబూబ్, రమాదేవి, బాల , నాగరాజు, డా.ఎ యాదగిరిరెడ్డి, డా.నరసింహ్మ, తదితరులు తో పాటు కళాశాల విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని సదస్సును విజయవంతం చేశారు.

# మాదకద్రవ్యాల నివారణపై అధ్యాపకులకు అవగాహన



హయత్ నగర్,/నగరనిజం:ప్రభుత్వ డిగ్రీ కళాశాల హయత్ నగర్ నందు స్టేట్ లెవెల్ కోఆర్డినేటింగ్ ఏజెన్సీ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల వినియోగం నియంత్రణపై అధ్యాపకులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి. సురేష్ బాబు అధ్యక్షత వహించి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో అధిక శాతం మందిని ప్రధానంగా యువత మాదకద్రవ్యాల బారిన పడి ఆర్థికంగా మానసికంగా మరియు ఆరోగ్యపరంగా నష్టపోయి జీవితాలను కోల్పోతున్నారని అటువంటి వారిని చైతన్య పరిచే బాధ్యత అధ్యాపకులపై ఉందని సూచించారు. ఈ కార్యక్రమాన్ని అధ్యాపకులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్.ఎల్.సి.ఏ రాష్ట్ర కోఆర్డినేటర్ సుధాకర్ గారు మాట్లాడుతూ దేశంలో రోజురోజుకీ మాదకద్రవ్యాల వినియోగం పెరుగుతుందని, ఎక్కువగా యువత వాటి బారిన పడి ఎన్నో జీవితాలను కోల్పోతున్నారని, అటువంటివారిని అధ్యాపకులందరూ చైతన్య పరచడానికి ఈ కార్యక్రమం ఎంతో దోహదం చేస్తుందని చెప్పడం జరిగింది. ముఖ్యంగా యువతీ యువకులు విద్యార్థినీ విద్యార్థులు వాటి బారిన పడకుండా ఉండడానికి మరియు మాదకద్రవ్యాలకు బానిసలైన వారిని గుర్తించి వారిని కాపాడడానికి ఈ కార్యక్రమం ఎంతో దోహదం చేస్తుందని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో సైకాలజిస్ట్ శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్స్ శ్రీనివాస్ రెడ్డి, ఇందిరా, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ బి నరసింహ, లైబ్రేరియన్ డాక్టర్ దుర్గాప్రసాద్, డాక్టర్ సుబ్రమణ్యం, డాక్టర్ గీత నాయక్, డాక్టర్ విజయలక్ష్మి, డాక్టర్ విద్యాసాగర్, డాక్టర్ ఈ యాదగిరి రెడ్డి, డాక్టర్ వి. నాగరాజ్ యాదవ్, డాక్టర్ అపర్ణ చతుర్వేది,ఎస్ నాగేంద్ర తో పాటుగా ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఉత్తమ పరిశోదన ఆవార్డు అందుకున్న డా.నామ.హరి కుమార్






హైదాబాద్/నగరనిజం: డాక్టర్ నామ హరికుమార్ పరిశోదనను గుర్తించి భౌతిక శాస్త్ర సంక్షేమ సంఘం వారు 2024 సంవత్సరమునకుగాను ఉత్తమ పరిశోదన ఆవార్డును ప్రకటించింది. ఈ ఆవార్డును ఆదివారు నాడు ఉస్మానియా యూనియ్యు-టి భౌతిక శాస్త్ర విభాగంలో ప్రసంశా పత్రముతో పాటు మెమెంటును బహుకరించటం జరిగింది. హారికుమార్ 2024 సంవత్సరంలో 12 వ్యాసాలు వ్రాసి వాటిని స్కోపస్ సైన్స్ ఇండెక్స్ పత్రికలలో ప్రచురించటం జరిగింది. ఆతని శ్రమను పట్టదలను గుర్తించి ఆవార్డును బహుకరించటం జరిగింది. ఇతను ప్రస్తుతం సెయింట్ మెలిస్ విద్యా సంస్థ హైదాబాద్ ఇంజనీరింగ్ కళాశాలలో విభాగ ఆధిరుతి, అసిస్టెంట్ ప్రొపెసర్ ఫిజిక్స్ లో విధులు నిర్వహిస్తున్నారు. ఈ ఆవార్డును ప్రకటించినందుకు గాను వారి కుటంబ సభ్యులు, కళాశాల యాజమాన్యాం తోటి ఆద్యా పకులు ,సహచరులు ఆభినందనలు తెలియజేసారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ.. పరిశోదన పై ఉత్సాహం ఉన్న వారికి ,భౌతిక శాస్త్రం పై మక్కువ ఉన్నవారికి నావంతుగా నేను సహకారం చేస్తానని చెప్పారు. ఉత్తమ పరిశోదన ఆవార్డుకు తీసుకున్న సందర్భంగా ఆనందము వ్యక్తం చేశారు.

# జలమండలి యండి అశోక్ రెడ్డిని కలిసి స్థానిక సమస్యలను తెలిపిన నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్



నాగోల్/నగరనిజం: ఖైరతాబాద్‌లోని జలమండలి ప్రధాన కార్యాలయంలో జలమండలి యండి అశోక్ రెడ్డిని కలిసి డ్రైనేజీ, త్రాగు నీటి సమస్యలపైన వినతి పత్రాన్ని అందజేసిన నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ .నాగోల్ డివిజన్ పరిధిలోని వున్నటువంటి డ్రైనేజీ సమస్యలను వారికి వివరించడం జరిగింది.రామాంజనేయులు కాలనీ, నరసింహస్వామి కాలనీ ఫేస్ -2,సాయి సప్తగిరి కాలనీ, శ్రీనివాస కాలనీ, మరిన్ని కాలనీలకు డ్రైనేజీ లైన్ మంజూరు చేయాలని కోరారు. గత 25 సంవత్సరాల ముందు వేసినటువంటి డ్రైనేజ్ లైన్లు అంతా పాడైపోయి నిరంతరం రోడ్లమీదకి డ్రైనేజీ నీళ్లు పారుతున్నాయని డివిజన్ ప్రజలు ఎంతగానో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు, వెంటనే వాటిని గుర్తించి నూతన డ్రైనేజ్ లైన్ లను ఏర్పాటు చేయించవలసిందిగా విజ్ఞప్తి చేశారు, డివిజన్ లో కొన్ని కాలనీ లో త్రాగునీటి సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని త్రాగు నీటి దయ పైపులైను మంజూరు చేయాలని ఎండిని కోరడం జరిగింది. కాలనీలలో జలమండలి అధికారులు వేసినటువంటి డ్రైనేజ్ లైన్ పనులు పూర్తిచేసి నెలలు గడుస్తున్నా ఇంకా రోడ్లు మరమ్మత్తులు చేయడం లేదని, రోడ్లన్నీ గుంతలుగా ఏర్పడి ప్రజలు నడవలేని స్థితిలో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు, డ్రైనేజ్ లైన్ పనులు పూర్తయిన చోట వెంటనే రోడ్లు మరమ్మత్తులు చేయించేలా చూడాలని జలమండలి ఎండి అశోక్ రెడ్డి గారిని గారిని కోరడం జరిగింది..వారు సానుకూలంగా స్పందించి వెంటనే నిధులు మంజూరు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.

# రైతు బజార్లలో రైతులకు అధిక ప్రాధాన్యత

- రైతులకు వినియోగదారులకు నష్టం కలగనివ్వం
- దళారి వ్యవస్థకు చెక్ పెడతాం.
- గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి వెల్లడి





కొత్తపేట/నగరనిజం: సోమవారం నాడు కొత్తపేట రైతుబజార్ ను సందర్శించి ప్రతి రైతు సమస్యలను అడిగి తెలుసుకుని రైతు బజారు వచ్చే వినియోగదారుల అభిప్రాయాలు తెలుసుకున్న గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం.రైతు బజార్లలో దళారీ వ్యవస్థకు ప్రమేయం లేదని.. స్టాల్స్ ఉన్న రైతులు పండించిన పంటను నేరుగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా రైతు బజార్లలో వినియోగదారులకు అధికారులు సూచించిన ధరలకు అమ్మి నాణ్యమైన కూరగాయలను ఇవ్వాలని గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి సూచించడం జరిగింది. సోమవారం ఉదయం పాలకవర్గం సభ్యులు మరియు అధికారులతో రైతుబజారును పూర్తిగా తిరిగి ప్రతి స్టాల్ ను పరిశీలించి వారి సమస్యలను నేరుగా తెలుసుకోవడం జరిగింది. అలాగే వచ్చే వినియోగదారుల అభిప్రాయాలు కూడా వినడం జరిగింది. ఈ సందర్భంగా చిలుక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ...కొత్తపేట రైతు బజార్ ఎదురుగా రైతులకు నష్టం కలిగేలా సాయంత్రం వేళలో కొంతమంది దళారులు అమ్ముతున్న విషయం రైతులు తమ దృష్టికి తేవడం జరిగిందని అట్టి దళారి వ్యవస్థను పూర్తిగా నిర్మూలిస్తామని తెలియజేయడం జరిగింది.రైతు బజార్లలో అధికారులు రైతులతో వినియోగదారులతో సమన్వయంతో ఉండాలని సమస్యలు లేకుండా చూసే బాధ్యత అధికారులదేనని తెలియజేశారు. వచ్చే వినియోగదారులకు అమ్ముకునే రైతులకు కనీస వసతులు కల్పించాల్సిన బాధ్యత మనదే అన్నారు.రైతు బజార్లలో ధరల పట్టిక ప్రకారం అమ్మాలని లేనిచో చర్యలు తప్పవన్నారు .. రైతులకు ఏ సమస్య ఉన్న వినియోగదారులకు ఎటువంటి ఇబ్బందులు ఉన్నా తమ దృష్టికి తేవాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ భాస్కరాచారి. సభ్యులు బండి మధుసూదన్ రావు. పన్యాల జైపాల్ రెడ్డి. మెగావత్ గణేష్ నాయక్..చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి. దోమలపల్లి అంజయ్య. మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి , శ్రీనివాస్.. రైతు బజార్ ఎస్టేట్ ఆఫీసర్ స్రవంతి తోపాటు సూపర్ వైజర్లు.. ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్వాడీ టీచర్‌ను ప్రశంసించిన గజ్వేల్ క్రైమ్ సీఐ ముత్యం రాజు



గజ్వేల్ ప్రజ్ఞాపూర్, ఫిబ్రవరి, 3,(నగరనిజం): మున్సిపాలిటీ పరిధిలోని ఐదో అంగన్వాడి సెంటర్ ను సోమవారం గజ్వేల్ క్రైమ్ సీఐ ముత్యం రాజు సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా క్రైమ్ సీఐ ముత్యం రాజు మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్ మంచి పరిశుభ్రంగా ఉందని పేర్కొన్నారు. అంగన్వాడి నిర్వహణ చూస్తే కార్పొరేట్ స్కూల్ తరహాలో ఉన్నదని అంగన్వాడీ టీచర్ నాగరాణిని అభినందించారు. ఈ సందర్భంగా పిల్లలకు పౌష్టికాహారం అందించడంలో చిన్నారులను పరిశుభ్రంగా ఉంచి వారికి కథలు, పాటలు, చెబుతున్నారు అంగన్వాడి చిన్నారులతో కాసేపు మాట్లాడి వారి యొక్క సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు.

# శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

- దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి





అక్బర్ పేట- భూంపల్లి మండలం , ఫిబ్రవరి, 3,(నగరనిజం): మోతె గ్రామంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో నెలకొన్న శ్రీ సరస్వతీదేవి ఆలయంలో వసంత పంచమి పురస్కరించుకొని మేదాసూక్త చండీ హెూమం, అక్షర భాష్యం,పూజా కార్యక్రమంలో కుటుంబ సమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి. మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE